RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 122 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | ఆదివారం,నవంబర్,2,2025 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 122 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Sunday,November,2,2025 | PAGES : 8 RS : 4 /- |




దారిద్ర్యరహిత రాష్ట్రంగా

## కేరళ

- అత్యంత దుర్భర పేదరిక నిర్మూలన
- వివిధ కార్యాక్రమాల ద్వారా దీనిని సాధించాం
- కేరళ అవరణ దినోత్సవం సందర్భంగా సిఎం ప్రకటన
- అసెంబ్లీలో విజయన్ ప్రకటన...నిరసనగా విపక్షం వాకౌట్

తిరువనంతపురం,నవంబర్1 : దారిద్ర్యరహిత రాష్ట్రంగా కేరళ అవతరించినట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ అసెంబ్లీలో ప్రకటించారు. దేశంలో అత్యంత దుర్భర పేదరికాన్ని నిర్మూలించిన తొలి రాష్ట్రంగా గుర్తింపు పొందిందన్నారు. కేరళ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం ఈ విషయాన్ని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 21,263 మందికి మొదటిసారిగా రేషన్ కార్డులు, ఆధార్, పెన్షన్లు వంటి ముఖ్యమైన పత్రాలు మంజూరు చేసిందని తెలిపారు.



ట్రంప్‌కు కోర్టులో..

## ఎదురుదెబ్బ

**ఆహార సాయం కొనసాగించాల్సిందేనని ఆదేశం**

వాషింగ్టన్: అమెరికాలో సుదీర్ఘంగా కొనసాగుతున్న ప్రభుత్వ షట్‌డౌన్ నేపథ్యంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సర్కారుకు ఫెడరల్ కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. నిధుల కొరత కారణంగా కోట్లాది మంది పేదలకు అందే ఆహార సాయం పథకం (స్నాప్) చెల్లింపులను నిలిపివేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఇద్దరు ఫెడరల్ జడ్జీలు తోసిపుచ్చారు. అత్యవసర నిధులను ఉపయోగించి ఈ పథకాన్ని కొనసాగించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అమెరికాలో అతిపెద్ద ఆహార సాయ పథకమైన 'సప్లిమెంటల్ న్యూట్రిషన్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్' ద్వారా సుమారు 4.2 కోట్ల మంది, అంటే ప్రతి ఎనిమిది మందిలో ఒకరికి, నిత్యావసర సరుకులు కొనుగోలు చేసేందుకు ఆర్థిక సాయం అందుతోంది.



ఆపరేషన్ సిందూర్ 2.0 కు

## సిద్ధంగా ఉన్నాం

**పాక్ ప్రేలాపనలపై ఆర్మీ చీఫ్ జనరల్ ద్వివేది**

**భోపాల్,నవంబర్1:** అఫ్ఘానిస్థాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్‌పై నోరు పారేసుకుంటున్న పాక్‌కు భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ మరోమారు గట్టి వార్నింగ్ ఇచ్చారు. పాక్ మళ్లీ ఏదైనా మూర్ఖపు చర్యకు దిగితే ఆపరేషన్ సిందూర్ రెండో రౌండ్‌కు తాము రెడీగా ఉన్నామని అన్నారు. ఆపరేషన్ సింధూర్ 2.0కు భారత సాయుధ దళాలు సిద్ధంగా ఉన్నాయి. త్రివిధ దళాధిపతులు సాయుధ దళాలను ముందుండి నడిపిస్తే మమల్ని ఎవరూ ఎదుర్కోలేరని ఆయన అన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం రేవా జిల్లాలోని సైనిక్ స్కూల్‌ను సందర్శించిన సందర్భంగా ఆయన ఈ హెచ్చరిక చేశారు. ఆపరేషన్ సిందూర్ ముగింపు ఎప్పుడో భారత్ తప్ప ఇతరులెవరూ నిర్ణయించ లేరని కూడా తేల్చి చెప్పారు. పాక్ తగిన గుణపాఠం నేర్చుకుందని తాము భావించినప్పుడే ఆపరేషన్ సిందూర్ ముగుస్తుందని అన్నారు. సైన్యానికి నేతృత్వం వహిస్తున్నలెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ, నావికాదళాధిపతి అడ్మిరల్ దినేశ్ త్రిపాఠీ ఇద్దరూ 1970ల్లో కలిసి చదువుకున్నారు. అప్పట్లో రేవా సైనిక్ స్కూల్లో క్లాస్ 5ఏ తరగతిలో క్లాస్ మేట్స్‌గా ఉన్నారు.



తెలంగాణలో పెట్టుబడులు

## పెట్టండి

**కెనడా, ఫ్రాన్స్ ప్రతినిధులకు సిఎం వినతి**

హైదరాబాద్,తెలంగాణ దిశ:: తెలంగా ణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని కెనడా ప్రతిని ధులని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవం త్‌రెడ్డితో కెనడా హైకమిషనర్ క్రిస్టోఫర్ కూటర్ బృందం సభ్యులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఐటీ, ఫార్మా, ఎయిర్‌స్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో కెనడాతో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై చర్చించారు








రేవంత్ వ్యాఖ్యలు దేశ గౌరవాన్ని

## దెబ్బతీశాయి

- మన సైనికుల ధైర్యసాహసాలను రేవంత్ అవమానించారన్న బండి

**హైదరాబాద్,తెలంగాణ దిశ:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. జూబ్లీహిల్స్‌లో ఎన్నికల ప్రచారంసందర్భంగా పాకిస్థాన్ గురించి సీఎం చేసిన వ్యాఖ్యలు దేశ గౌరవాన్ని, సైనికుల ధైర్యసాహసాలను అవమానించేలా ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పిస్తూ, బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఉద్దేశించి రేవంత్ రెడ్డి కొన్ని వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో పాకిస్థాన్ మనపై దాడి చేసినా భారత్ స్పందిం చలేదన్న అర్థంవచ్చేలా సీఎంమాట్లాడారని బండి సంజయ్ ఆరోపించా రు. "జూబ్లీహిల్స్‌లో భారత్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను.



ఆ ఐదు జిల్లాల్లో ముందుగా

## ధాన్యం కొనుగోళ్లు

**ఖమ్మం,తెలంగాణ దిశ:**మొంథా తుఫాను ప్రభావంతో ఉత్పన్నమైన పరిస్థితులపై సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ధాన్యం సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని.. నష్టపోయిన జిల్లాల్లో ముందుగా కొనుగోళ్లు ప్రారంభించాలని చెప్పారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి మండల స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించాలని ఆదేశించారు. అధికారుల సెలవులను రద్దు చేసి.. క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, 24 గంటల పరిస్థితిపై నివేదికలు సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు సహాయక చర్యలు చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు.తుఫాను ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న అత్యవసర పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత అప్రమత్తత ప్రకటిం చింది. మంత్రులు.. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు , ఇతర ఉన్నతాధికారు లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ముఖ్యమంత్రి, రైతులకు నష్టం జరగకుండా ఉండేందుకు తక్షణమే చేపట్టాల్సిన సహాయక చర్యలు, ధాన్యం సేకరణ ప్రక్రియపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వర్షాల కారణంగా వరి కోతల కాలంలో అనుకోకుండా ఏర్పడిన ఈ ఘటపై సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.



కాశీబుగ్గ ఘటనపై

## ప్రధాని దిగ్భ్రాంతి

**న్యూఢిల్లీ,నవంబర్1: శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ లోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం నాడు తొక్కి సలాట జరిగి 10 మంది మృతి చెందడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన బాధాకరం. కుటుంబసభ్యులను కోల్పోయిన వారి గురించే నా ఆలోచనంతా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు.మృతులకు పీఎం ఎన్ఆర్ఎఫ్ నుంచి రూ.2లక్షల చొప్పున, క్షతగాత్రులకురూ.50,000 చొప్పు న పరిహారం అందజేస్తామని పీఎంఓ కార్యాలయం ప్రకటించింది. కేంద్ర హోంమంత్రిఅమిత్‌షా సైతం ఈ ఘ టనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు.**

# కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలి

## - మహిళా కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి







**జూబ్లీహిల్స్, నవంబర్ 01, (తెలంగాణ దిశ)** :జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని మహిళా కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, మాజీ జెడ్ పిటిసి నీలం పద్మ కోరారు. శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తో పాటు పీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి, మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, ప్రముఖ సినీ నటుడు సుమన్, అభ్యర్థి నవీన్ సతీమణి వర్షలతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం పద్మ ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ చెయ్యి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పాదయాత్రలో భాగంగా కృష్ణానగర్, యూసఫ్ గూడ, రహమత్ నగర్, బోరబండ డివిజన్ లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం నీలం పద్మ మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ చేపట్టిన ప్రచారానికి ప్రజల నుండి విశేష స్పందన లభించిందని అన్నారు. యువ నాయకుడు నవీన్ యాదవ్ పార్టీకి కట్టుబడి, ప్రజలతో మమేకమై పని చేస్తున్న యువకుడన్నారు. రాహుల్ గాంధీ కూడా యువకులను అవకాశం కల్పించాలని లక్ష్యంతో నవీన్ యాదవ్ కు అవకాశం కల్పించారని అన్నారు. నవీన్ యాదవ్ నాయకుడిగా కాకముందే సేవతత్వంతో పనిచేస్తూ బస్తీలలో ఏ సమస్య వచ్చినా పరిష్కరించాలని గుర్తు చేశారు. ముఖ్యంగా మహిళల పట్ల అపారమైన గౌరవంతో రెండు వేల మందికి శ్రీ మంతాలు చేసిన యువ నాయకుడు నవీన్ యాదవ్ ను మహిళా లోకం ఆశీర్వదించాలని సూచించారు. ప్రజల కోసం పని చేసే వ్యక్తే నిజమైన ప్రజానాయకుడు నవీన్ యాదవ్ అని ఆమె కొనియాడారు. సేవే నాయకత్వానికి మూలమని, నవీన్ యాదవ్ ప్రజాభిమానంతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి, బిఆర్ఎస్ చెప్పే కళ్ళ బొల్లి మాటలను నమ్మవద్దని, పది సంవత్సరాల నుండి వాళ్లు చేసింది ఏమి లేదని నీలం పద్మ అన్నారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం పనిచేసే నాయకుడు నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నేతల పాల్గొన్నారు.

## నేడు నాగారంకు శృంగేరీ శారదా పీఠాధీశ్వరులు శ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి రాక




తెలంగాణ విజయ యాత్రలో భాగంగాఅనంత శ్రీ విభూషితులు దక్షిణామ్నాయ శ్రీ శృంగేరీ శారదా పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారి కరకమల సంజాతులు శ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారు ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు నాగారం ఎస్ వి నగర్, రోడ్ నెంబర్ 8లోని శ్రీ లక్ష్మీ గణపతి అన్నపూర్ణా సహిత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానానికి భక్తులను అను గ్రహించుటకు వీచేస్తున్నారని ఆలయ నిర్వహకులు తెలిపారు. వివరాలను 90522 58080, 94925 74071 సంప్రదించవచ్చు.

(నాగారం, తెలంగాణ దిశ)

# అధికార దుర్వినియోగం..,
# బెదిరింపులు.. దొంగతనంపై ఫిర్యాదు

## - నేరేడ్‌మెట్ ఎస్ఐ చంద్రశేఖర్ పై రాచకొండ కమిషనర్ కు ఫిర్యాదు

**నేరేడ్‌మెట్, నవంబర్ 01, (తెలంగాణ దిశ)** :నేరేడ్‌మెట్ పోలీస్ సబ్ ఇన్ స్పెక్టర్ చంద్రశేఖర్ అధికార దుర్వినియోగం, బెదిరింపులు, దొంగతనం విషయంలో నేరేడ్‌మెట్ డిఫెన్స్ కాలనీ వి3 కేఫ్ యజమాని వి. ఉదయ్ రాఘవ్ రాచకొండ కమిషనర్ కు ఫిర్యాదు చేసినట్లు శనివారం మీడియాకు తెలిపారు. గత నెల 21న నేరేడ్‌మెట్ డిఫెన్స్ కాలనీ వి3 కేఫ్ పరిశీలనకు వచ్చిన నేరేడ్‌మెట్ పోలీసులు తమ అనుమతి లేకుండా హుక్కా నడుపుతున్నారని తప్పుడు ఆరోపణతో కేసు నమోదు చేశారని వివరించారు. అయితే మా వద్ద హుక్కా లేదా అనుమతి లేని కార్యకలాపాలు ఏమీ లేవని స్పష్టం చేసినప్పటికీ ఎస్ ఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సీసీ కెమెరా వ్యవస్థను బంద్ చేసి,



Medchal–Malkajgiri జిల్లా – 500056

INWARD

RACHAKONDA

డివిఆర్ కనెక్షన్ తీసేసి, మాపై దురుసుగా ప్రవర్తించి, డబ్బులు డిమాండ్ చేసి, బెదిరింపులు గురి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మీరు న్యాయబద్ధంగా వ్యవహరించాలని కోరినప్పటికీ మళ్లీ 29న ఆయన మళ్ళీ వచ్చి మా కేఫేలో ఉన్న డివిఆర్ తీసుకెళ్లి, అందులోని సీసీ కెమెరా డాటా మొత్తం డిలీట్ చేసేశారని వివరించారు. తాము ఎలాంటి తప్పు చేయకపోయినా, అతని తప్పు దాచేందుకు ఈ చర్యలకు పాల్పడ్డారని తెలిపారు. తర్వాత దుకాణం తెరిచాక, కౌంటర్‌లో ఉన్న సొమ్ము సుమారు రూ. 1.70 లక్షలు మాయమైనట్లు గుర్తించామని తెలిపారు. ఎఫ్ ఐ ఆర్ రైన తరువాత షాప్ కీస్ ఇవ్వమని అడిగితే సీజింగ్ కోసం ఆర్ డి ఓ కు పంపించామని స్పష్టం చేశారని, మేము అక్కడికి వెళ్ళి అడిగితే మాకు ఎలాంటి నోటీస్ రాలేదని వారు చెప్పినట్లు ఆయన వివరించారు. మరుసటి రోజు మళ్ళీ అడిగితే తహసిల్దార్ కు పంపించామని చెప్పారని, అక్కడికి వెళ్ళితే అక్కడ కూడ మాకు ఎలాంటి సమాచారం లేదని చెప్పారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మళ్ళీ వెళ్ళి అడిగితే మాకు కీస్ ఇవ్వండని కొద్దిగా గట్టిగా అడిగితే, ఒక కానిస్టేబుల్ ను పంపించి డివిఆర్ స్టేషన్ కి తీసుకొచ్చి దాదాపు గంట సేపు తనతో పెట్టుకొని అందులో ఉన్న డాటా మొత్తం డిలీట్ చేసి మళ్ళీ తన కానిస్టేబుల్ ను పంపి యధా స్థానంలో దానిని పెట్టించిన తరువాత కీస్ ఇచ్చారని వివరించారు. సీజింగ్ చేస్తామని చెప్పి దాదాపు తొమ్మిది రోజులు పోలీస్ స్టేషన్ కి తిప్పించుకుని సాక్ష్యాలు లేకుండా చేసి కీస్ ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.


అసలు తమకు ఎలాంటి నోటీస్ ఇవ్వకుండా మా ప్రాపర్టీస్ ఎలా తీసుకెళ్తారని, డివిఆర్ తీసుకెళ్తున్నప్పుడు ఎందుకు తీసుకెళ్తున్నారని అడిగితే చాల దురుసుగా పరుష పదజాలంతో దూషించారని వివరించారు. అవన్నీ అడిగే హక్కు నీకు లేదని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అతను ఎలాంటి తప్పు చేయకపోతే డివిఆర్ డేటా ఎందుకు డిలీట్ చేసారని ఆయన ప్రశ్నించారు. ఈ మూడు ప్రధాన అంశాల మీద సమగ్ర విచారణ జరిపి,సీసీ ఫుటేజీ ఆధారంగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# కెవిఆర్ లే అవుట్ లో పార్కుల కబ్జాలపై
# చర్యలు తీసుకోవాలి : ఆకుల సతీష్

## - కెవిఆర్ లేఅవుట్ లో పది పార్కుల స్థలం కబ్జా
## - రూ. 100 కోట్లు ప్రాపర్టీ కబ్జైనా పోలీసులకు ఫిర్యాదు చేయని మున్సిపల్ అధికారులు



**కుత్బుల్లాపూర్, నవంబర్ 01, (తెలంగాణ దిశ)** :కెవిఆర్ లేఅవుట్ లో పార్కుల కబ్జాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆకుల సతీష్ శనివారం దుండిగల్ మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుండిగల్ మున్సిపల్ పరిధిలో మల్లంపేట కెవిఆర్ లేఅవుట్ పేరుతో 54 ఎకరాల వెంచర్ 2004 సంవత్సరంలో చేశారని ఆయన తెలిపారు. కానీ బిఆర్ఎస్ పాలనలో స్థానిక ఎమ్మెల్సీ రాజు, ఆయన తమ్ముడు అండదండలు, సహకారంతో నరేష్ వారు మిత్రులు కలిసి దాదాపు పది పార్కు స్థలాలు కబ్జా చేశారని ఆయన ఆరోపించారు. దాదాపు 100 కోట్ల విలువైన పార్కు ఆస్తికి తప్పుడు పత్రాలు సృష్టించారని తెలిపారు. ఇందులో భాగంగా వెంచర్ వేసిన కెవి రామరాజు సంతకం ఫోర్జరీ చేసి హైకోర్టు నుండి ఉత్తర్వులు పేరుతో పార్కులను రిజిస్ట్రేషన్లు చేయడంపై గతంలో ఫిర్యాదు చేసినట్లు వివరించారు. దీంతో నామ మాత్రంగా కూల్చివేశారని, దీనిపై మున్సిపల్ అధికారులు కేసును నమోదు చేయలేదన్నారు. చివరికి 2024 సూరారంలో అక్రమ గన్ తో నరేష్ కాల్పులు జరపడం తర్వాత పోలీస్ అధికారులు కెవి. రామరాజు ఇచ్చిన



Akula Satish
Qutbullapur assembly
#9912345194

1/11/2025

To,
The Commissioner,
Dundigal Muncipality,
Medchal District.

Subject: Criminal cases should be registered against the public representatives and leaders of BRS who occupied 14 open spaces/parks& 10 structure in KVR Layout, Mallampeta and kept false documents and sold them with forged signatures/photo/aadhar forgeries andNot only should a police case be registered against a few regarding the park encroachment/fraudulent registration, but also a case should be registered against the actual mastermind Shabbeepur Krishna and the then SRO& protected and developed the park spaces for public purposes. ..(FIR NO:737/2024)

DUNDIGAL MUNICIPALITY DT 1/11/2025 INWARD MEDCHAL MALKAJGIRI DIST, T.S.

Respected sir...

What I am bringing to the attention of Akula Satish is that survey no. ,38,45,46,2 61,262,263 KVR 5 2,65,463 sq.yards (in 54 acres) venture (2004-05). In this venture, 14 parks have been shown and permissions have been taken. But after 2014 outer ring road buffer zone and KVR Colony park/open space was taken over with the help of local BRS MLC's younger brother Shambipur Krishna and their party leader Naresh who sold the open space/park to private individuals and the High Court also asked for registration in the name of AV Ramaraju. Instead of forging the signature and misleading the court to file a case (WP:10603/2022), instead of taking orders for registration, and according to those orders, the original venture was not only forged by Ramaraju's signature with another person, but also the fake person who came and took a photo when Ramaraju registered. Not Ramaraju, AV Ramaraju ventured financially bankrupt and spent a decade in ashrams away from people, thinking that the brother of local BRS MLC and their party leaders not only forged AV Ramaraju's signature but also brought a fake person named AV Ramaraju and parked 10 in Suraram registration office.The open space land is about three to four acres of property worth 100 crores with forged signatures, bringing in a fake person (Muttu- +91 63003 31350) and registering it and selling it to private individuals instead of immediately demolishing the existing illegal constructions/encroachments on the park and open space land by the municipal authorities who forged the false signatures and who is the original owner? BRS public representative Shambipur Krishna and BRS party leader Naresh who have taken action against SRO Quthbullapur Jyoti who registered with a fake person (Bollaram Muttu) other than AV Rama Raju, occupied this entire park and open space, constructed 17 illegal structures,/sheeds/free cast wall registered with false signature/persons and executed a conspiracy to make 100 crores of public property. It is our demand that a full inquiry should be conducted, a case should be registered and the park lands should be acquired immediately, developed and used for public purposes

1. 14 parks in KVR layout 10 parks encroachment and 17 illegal construction should be immediately demolished, acquired and developed and used for public purposes.

2.In February, the Dundigal commissioner demolished only three structures and put up a park board on the basis of a complaint by the BJP. Action is not being taken against the remaining ten park encroachments.

పార్కు స్థలాల కబ్జాపై ఫిర్యాదు ఆధారంగా నరేష్ వారి మిత్రులపై (737/2024) దుండిగల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి ముగించారని అన్నారు. అసలు అండ దండలు సాకారం అందించిన ఎమ్మెల్సీ రాజు, కౌన్సిలర్ కృష్ణ పాత్రల పై విచారణ జరపలేదన్నారు. చివరికి ప్రస్తుతం కెవిఆర్ లేఅవుట్ లో అప్పట్లో కూల్చివేసిన పార్కు స్థలాలు ప్రస్తుతం అధికార పార్టీ నేత తో నరేష్ అనే వ్యక్తి మళ్లీ చేతులు కలిపి మళ్లీ అమ్మకాలు చేయడంపై తక్షణమే కెవిఆర్ లేఔట్ లో పార్కు స్థలాల్లో ఆక్రమించుకున్న అన్ని నిర్మాణాలను కూల్చివేయాలని కోరారు. పార్కులను పరి రక్షించడానికి ఫెన్సింగ్ వేసి రక్షించాలని కోరారు. నరేష్ మిత్రులు ఎమ్మెల్సీరాజు వాళ్ళ తమ్ముడు కృష్ణ పాత్ర పై కూడా పోలీసులకు ఫిర్యాదు చేయాలని మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి ,శ్రీనివాస్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# రాజయోగ శిక్షణతో విద్యా వ్యవస్థలో అద్భుతాలు

## - బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో విద్యావేత్తల సదస్సు
## - హాజరైన వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్లు, అధ్యాపకులు





**హైదరాబాద్, నవంబర్ 01, (తెలంగాణ దిశ)** : సమాజానికి మూల స్తంభమైన విద్యా వ్యవస్థలో నైతిక విలువలు, రాజయోగ శిక్షణ ద్వారా అద్భుతాలు సృష్టించ వచ్చునని వక్తలు అభిప్రాయపడ్డారు. పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయం స్థాయి వరకు విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి కారణంగా అనేక రుగ్మతలు తలెత్తుతున్నాయని, దీనిని నివారించేందుకు ధ్యాన సాధన, నైతిక విలువలపై శిక్షణ చక్కని పరిష్కార మార్గాలు అవుతాయని విద్యావేత్తలు అన్నారు. బీబీనగర్ సమీపంలోని బ్రహ్మ కుమారీస్ సైలెన్స్ రిట్రీట్ సెంటర్ లో శనివారం విద్యావేత్తల శిక్షణ సదస్సు నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ విద్యాసంస్థల నుంచి ప్రొఫెసర్లు, అధ్యాపకులు ఇందులో పాల్గొన్నారు. విద్యార్థుల్లో ఆలోచన శక్తిని, సృజనాత్మక నైపుణ్యాలను పెంపొందించడం కోసం ఉపాధ్యాయులకు ఈ కార్యక్రమంలో ప్రాక్టికల్ యాక్టివిటీల ద్వారా మెలకువలు నేర్పించారు. సైలెన్స్ రిట్రీట్ సెంటర్ డైరెక్టర్లు బికె. రాజ కుమారి, బికె. సునీత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సదస్సులో అధ్యాపకులు విద్యార్థులకు నేర్పాల్సిన నైతిక విలువలు, జీవిత నైపుణ్యాలపై వివరంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మణిపూర్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, ఉస్మానియా వర్సిటీ మాజీ వీసీ టి. తిరుపతి రావు, ఉస్మానియా, అనురాగ్ వర్సిటీల మాజీ వీసీ ఎస్. రామచంద్రం, రాజయోగ థాట్ ల్యాబ్ శిక్షకులు బికె. ముఖేష్, బికె. చిత్ర, బికె. సుప్రియ, వివిధ కాలేజీల డీన్ లు, లెక్చరర్లు, విద్యావేత్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో జూబ్లీహిల్స్ అభివృద్ధి శూన్యం

## - బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి









**జూబ్లీహిల్స్, నవంబర్ 01, (తెలంగాణ దిశ)** :జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతకు విజయాన్ని కాంక్షిస్తూ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బోరబండ డివిజన్ లోని క్లస్టర్ -6 స్వరాజ్ నగర్, బంజారానగర్ లలో 333, 322, 330, 331, 332 బూతులలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు చేసిన అభివృద్ధి తప్ప ఈ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు హైదరాబాదులో చేస్తున్న అరాచక పాలనను దృష్టిలో పెట్టుకుని జూబ్లీహిల్స్ ప్రజలు నవంబర్ 11న జరగనున్న ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత కారు గుర్తుపై ఓటు అత్యధిక మెజారీటి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ సభ్యులు ఎండి. జానీమియా, కార్తీక్, యాదగిరి, వినోద్, హమీద్, భువనగిరి జిల్లా నాయకులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీ నారాయణ, కుత్బుల్లాపూర్, భువనగిరి ఇంచార్జీలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ విజయం ఖాయం





**కుత్బుల్లాపూర్, నవంబర్ 01, (తెలంగాణ దిశ)** :జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం ఖాయమని కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా స్టార్ క్యాంపెనర్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డిలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంపిణీ చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ చెయ్యి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే నవీన్ యాదవ్ విజయానికి దోహదం చేస్తాయన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు సంతృప్తితో ఉన్నారని అన్నారు. బిఆర్ఎస్ నేతలు చెబుతున్న మాయమాటలు ప్రజలు నమ్మడం లేదని, ఎన్నికల్లో బిఆర్ఎస్ కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు.

# తాళ్లూరి థియేటర్ రోడ్డులో ఒకవైపు పండ్ల వ్యాపారులు.., మరోవైపు వాహనాల పార్కింగ్

## - నిత్యం ట్రాఫిక్ జామ్

**ఏఎస్ రావునగర్, నవంబర్ 01, (తెలంగాణ దిశ)** :కుషాయిగూడ ప్రధాన రహదారి నుంచి కుషాయిగూడ ఇండస్ట్రియల్ కమాన్ లోనికి వెళ్లే దారిని పండ్ల వ్యాపారులు ఆక్రమించుకున్నారు. రోడ్డుకు ఒకవైపు పండ్ల దుకాణాలు ఏర్పాటు చేయడంతో రెండవ వైపు వాహనాలను పార్కింగ్ చేయడంతో నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతుంది. దీంతో వాహనదారుల మధ్య అనేకసార్లు గొడవలు చోటుచేసుకుంటున్నాయి. ప్రధాన రహదారి నుంచి పలు కాలనీలకు వెళ్లే ప్రజలు నిత్యం ఈ మార్గం గుండా ప్రయాణిస్తుంటారు. పలు పరిశ్రమలకు వెళ్లే భారీ వాహనాలతో పాటు సబ్ రిజిస్టర్ కార్యాలయం, టీఎస్ఐఐసి కాలనీ, నార్త్ కమలానగర్, భవాని నగర్ లకు వెళ్లి వచ్చే వాహనాలతో నిత్యం రద్దీగా ఉంటుంది. అదేవిధంగా ఆయా కాలనీలకు ఈ దారి దగ్గరవుతుంది. దీంతో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. పండ్ల బండ్ల వ్యాపారులు రోజురోజుకు రోడ్డును ఆక్రమించుకుండడంతో పాటు కొనుగోలుదారుల వాహనాల





పార్కింగ్ కారణంగా ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు జోక్యం చేసుకొని పండ్ల వ్యాపారులను వెనుకకు జరపాలని, ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# సంపాదకీయం

## వెండితెర వెలుగులే బెటర్

సినిమా రంగం నుంచి రాజకీయాల్లోకి అడుగుపెట్టడం మన దేశంలో కొత్త కాదు. ఎన్టీఆర్, ఎంజీఆర్, జయలలిత వంటి దిగ్గజాలు వెండితెరపై తమ ఇమేజ్‌ను రాజకీయ విజయాలుగా మలచుకున్నారు. అయితే, ఈ గ్లామరస్ ప్రయాణంలో విజయ శిఖరాలను చేరుకున్నవారు కొందరైతే, క్షేత్రస్థాయి రాజకీయాల కష్టాలు, ఆర్థికపరమైన ఇబ్బందులతో నిరాశకు గురైనవారు ఎంతో మంది ఉన్నారు. రాజకీయాల వల్ల నష్టం తప్ప లాభం లేదని భావించేవారు ఈ మధ్య పెరుగుతున్నారు. తాజాగా కేరళకు చెందిన బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి సురేశ్ గోపీ .., బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలు ఈ వాస్తవాన్ని మరోసారి స్పష్టం చేస్తున్నాయి.కేరళ నుంచి బీజేపీ తరపున గెలిచి కేంద్ర మంత్రివర్గంలో స్థానం పొందిన సురేశ్ గోపీ, రాజకీయాల్లో లాభం కంటే నష్టమే ఎక్కువని బహిరంగంగా ప్రకటించడం సంచలనం సృష్టించింది. సినిమాలు చేసుకుంటే మంచి ఆదాయం ఉండేదని, కానీ రాజకీయాల్లోకి వచ్చాక ఆదాయం తగ్గిపోయిందని, అవసరాలు తీరడం లేదని ఆయన వాపోయారు. మంత్రి పదవిని వదిలేసి మళ్లీ సినిమాల్లోకి వెళ్లాలని యోచిస్తున్నట్లు చెప్పడం, రాజకీయ జీవితంపై ఆయనకున్న అసంతృప్తిని తెలియజేస్తుంది.దీనికి కొనసాగింపుగా, హిమాచల్ ప్రదేశ్‌లోని మండీ నుంచి లోక్‌సభకు ఎన్నికైన కంగనా రనౌత్ కూడా ఇదే విధమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సినీ రంగాన్ని, రాజకీయ రంగాన్ని పోల్చుతూ.. రాజకీయం చాలా కష్టమని, పైగా ఇందులో ఆదాయం తక్కువ, ఖర్చులు ఎక్కువని నిట్టూర్చారు. ఒక నిజాయితీపరుడైన ఎంపీకి వచ్చే జీతం తమ నియోజకవర్గాల్లో పర్యటనలు, పీఏల జీతాలు, ఇతర అవసరాలకు సరిపోవడం లేదని, లక్షల్లో ఖర్చవుతోందని ఆమె వివరించారు. ఈ పరిస్థితి ఇలాగే ఉంటే నిజాయితీగా ప్రజా సేవ చేసేందుకు ఎవరూ ముందుకు రారని కంగనా ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ స్థాయి సమస్యలను కూడా తమ వద్దకు ప్రజలు తీసుకొస్తున్నారని, వాటిని సొంత డబ్బుతో పరిష్కరించమని అడుగుతున్నారని ఆమె అసహనం వ్యక్తం చేశారు.సినిమా రంగంలో నటులు భారీ పారితోషికాలు అందుకుంటారు. వారికి ఉండే ప్రజాదరణ, స్టార్‌డమ్ తక్కువ కాలంలోనే కోట్లలో ఆదాయాన్ని ఆర్జించి పెడుతుంది. అదే సమయంలో, రాజకీయాలు ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ప్రజల కోసం పనిచేసే ప్రజాప్రతినిధులకు ఆదాయం కంటే ఖర్చులే అధికం. సినిమా స్టార్‌గా ఒక్క సినిమాకు కోట్లు తీసుకునేవారు, రాజకీయాల్లోకి వచ్చాక జీతం, అలవెన్సులు మాత్రమే ప్రధాన ఆదాయ వనరుగా ఉంటాయి. ఇది వారి మునుపటి ఆదాయంతో పోలిస్తే చాలా తక్కువ. ప్రజాప్రతినిధి అయిన తర్వాత నియోజకవర్గంలో పర్యటనలు, కార్యకర్తలను, ప్రజలను కలుసుకోవడం, వారి సమస్యలను పరిష్కరించడానికి అయ్యే ఖర్చులు ఊహించిన దానికంటే ఎక్కువగా ఉంటాయి. నటులకు తెరపై ఉండే గ్లామర్, రాజకీయాల్లో కనిపించదు. ఇక్కడ నిజమైన ప్రజాసేవ, క్షేత్రస్థాయి కష్టాలు, రాజకీయ ఒత్తిళ్లు ఉంటాయి. సినిమాలు, రాజకీయాలు రెండూ సమయాన్ని, శక్తిని డిమాండ్ చేస్తాయి. సినిమా పారితోషికం కోసం కొంత సమయం కేటాయించి, రాజకీయాలకు పూర్తి న్యాయం చేయలేకపోవడం, లేదా పూర్తిగా సినిమాలను వదులుకోలేకపోవడం వంటి సందిగ్ధత కూడా వారిలో ఆందోళన కలిగిస్తుంది.సురేశ్ గోపీ, కంగనా రనౌత్ వంటి ప్రముఖ నటుల వ్యాఖ్యలు? వెండితెర వెలుగులు, రాజకీయాల క్లిష్టత మధ్య ఉన్న ఆర్థిక, వాస్తవ వ్యత్యాసాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. గోపి కేరళ నుండి కొత్తగా ఎన్నికైన రాజ్యసభ సభ్యుడు, బిజెపి అనుభవజ్ఞుడైన సి సదానందన్ మాస్టర్‌ను కేంద్ర మంత్రివర్గంలో తన స్థానంలో నియమించాలని సిఫార్సు చేశారు. మాస్టర్ రాజకీయ సహకారాలను ఆయన హైలైట్ చేస్తూ "నన్ను తొలగించిన తర్వాత సదానందన్ మాస్టర్‌ను కేంద్ర మంత్రిగా చేయాలని నేను నిజాయితీగా చెబుతున్నాను. ఇది కేరళ రాజకీయ చరిత్రలో ఒక కొత్త అధ్యాయంగా మారుతుందని నేను నమ్ముతున్నాను" అని అన్నారు. 1994లో సిపిఐ(ఎం) కార్యకర్తలు చేసిన దాడిలో రెండు కాళ్లను కోల్పోయిన రాజకీయ హింస నుండి బయటపడిన మాస్టర్, ఉత్తర కన్నూర్ రాజకీయాల్లో మంచి పేరు సంపాదించారు.మలయాళ సినిమా రంగంలో అత్యంత ప్రజాదరణ పొందిన నటులలో ఒకరైన సురేష్ గోపి 2016 అక్టోబర్‌లో బిజెపిలో చేరారు. 2024లో త్రిసూర్ నుండి లోక్‌సభకు ఎన్నికయ్యారు. జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించినప్పటి నుండి, గోపి తన సినీ కెరీర్‌ను చాలావరకు నిలిపివేశారు, కానీ తన రాజకీయ బాధ్యతలను నిర్వర్తిస్తూనే నటనకు తిరిగి రావాలని కోరుకుంటున్నట్లు అనేకసార్లు వ్యక్తం చేశారుప్రజా జీవితంలో నిజాయితీగా, నిస్వార్థంగా పనిచేయాలంటే, ఆదాయం కంటే ఖర్చులే అధికంగా ఉండే ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో, తగినంత జీతం, అలవెన్సులు లేకపోవడం వల్ల నిస్వార్థ ప్రజాసేవకు అడ్డుగోడగా మారుతుందని ఈ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. సినిమా రంగం నుంచి వచ్చిన సెలబ్రిటీలకు ఇప్పుడిప్పుడే రాజకీయాల్లోని ఈ ఖర్చుల తత్వం బోధపడుతున్నట్టు కనిపిస్తోంది. ఇది కేవలం వ్యక్తిగత ఆవేదన మాత్రమే కాదు, భారత రాజకీయాల్లో నిజాయితీగా పనిచేయాలనుకునే ప్రతి ప్రజాప్రతినిధి ఎదుర్కొనే సవాలుకు అద్దం పడుతోంది.

# శ్రీ నగర్ కాలనీలో బిఆర్ఎస్ "మాట ముచ్చట" ప్రచారానికి విశేష స్పందన





**జూబ్లీహిల్స్, అక్టోబర్ 01, (తెలంగాణ దిశ) :**జూబ్లీహిల్స్ నియోజకవర్గం సోమాజిగూడ డివిజన్ పరిధిలోనిఎల్లారెడ్డి గూడ పరిధిలోని ఈమార్ గూడ టిఫిన్ సెంటర్ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శనివారం టీ తాగుతూ అక్కడి ప్రజలతో మాట ముచ్చట చేసారు. టీ తాగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో చేసిన మోసాలను ప్రజలకు గుర్తు చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ పాలన గురించి... రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, గాలికి వదిలేసిన హామీలు జూబ్లీహిల్స్ ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోమాజిగూడ మాజీకార్పొరేటర్ మహేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు అప్పు ఖాన్, ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన





**చర్లపల్లి, నవంబర్ 01, (తెలంగాణ దిశ) :**చర్లపల్లి బంగారు మైసమ్మ దేవాలయం వద్ద జరుగుతున్న సీసీ రోడ్డు పనులను శనివారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు నేమూరీ మహేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు పనులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్ని విధాలా కృషి చేస్తున్నాడని అన్నారు. నాణ్యత ప్రమాణాలతో పనులను చేపట్టాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదయ్య, లక్ష్మయ్య, బాబు, రాములు, అనిల్ కుమార్, బాల కృష్ణ, శ్రీనివాస్, భాను వంశీ తదితరులు పాల్గొన్నారు.

# షేక్ పేట్ డివిజన్ వినాయక నగర్ లో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

### - మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్, నవంబర్ 01, (తెలంగాణ దిశ) :**జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని షేక్ పేట్ డివిజన్ వినాయక నగర్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శనివారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. బాన్సువాడ మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డిలతో పాటు యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికే పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు.

# విద్యార్థుల నైపుణ్యాన్ని పెంచేందుకు అన్వేషిక ప్రయోగదర్శిని

**పెద్దపల్లి,తెలంగాణ దిశ** ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల శాస్త్రీయ దృక్పథాన్ని, పరిశీలన నైపుణ్యాన్ని ప్రయోగాలు ద్వారా పెంపొందించాలనే ప్రధాన ఉద్దేశంతో ఎస్సీఈఆర్టీ ప్రప్రథమంగా అన్వేషిక ప్రయోగ దర్శినిని ముద్రించిందని జీవశాస్త్ర ఉపాధ్యాయులు కృష్ణ మోహన మూర్తి తెలిపారు. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నేతృత్వంలో 32 మంది విషయ నిపుణులతో వీటిని రూపొందించారని, 6 నుండి 10 తరగతుల వారికి ఇవి ఎంతో ఉపయోగంగా ఉండేలా తీర్చిదిద్దారన్నారు. పాఠ్య పుస్తకాల్లోని విషయాలకు అనుగుణంగా ఉండడంతో పాటు పిల్లలు ప్రయోగాలతో సబ్జెక్టులపై పూర్తిస్థాయిలో అవగాహన పొందడానికి ఇవి ఎంత గానో ఉపయోగపడ తాయన్నారు.

దశలవారీగా అన్ని జిల్లాల్లోని పాఠశాలలకు ఇవి సరఫరా కానున్నాయని, పుస్తక రచనలో రాష్ట్రంలో 32 మంది సబ్జెక్టు టీచర్లు పాల్గొనగా అందులో పెద్దపల్లి జిల్లా నుండి పత్తిపాక జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణ మోహన మూర్తి భాగస్వామ్యం అయ్యారు. ప్రయోగాల ద్వారా జీవశాస్త్రంలోని అభ్యసన సామర్థ్యాలు వెలికి తీసేందుకు ఈ ప్రయోగదర్శిని ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన మీడియాకు వివరించారు. పాఠ్యపుస్తకం లోని ప్రయోగశాల కృత్యాలతో పాటు మూర్తి కూడా కృత్యాలను రూపొందించారు. ఇవి ఉపాధ్యాయులకు విద్యార్థులకు అర్థమయ్యేలా సులభ పద్ధతిలో రూపొందించానని జీవశాస్త్ర ఉపాధ్యాయులు కృష్ణ మోహన మూర్తి తెలిపారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

### చైర్మన్ తాంబూరి శ్రీనివాస్



**ఆలూర్,తెలంగాణ దిశ:** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, రైతులు పండించిన ప్రతి గింజను మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఆలూర్ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ తాంబూరి శ్రీనివాస్ తెలిపారు. రైతులకు అదనపు ప్రోత్సా హకంగా ప్రభుత్వం ప్రతి క్వింటాలుకు రూ.500 బోనస్‌ను ప్రకటించడం హర్షనీయమని అన్నారు. ఈ నిర్ణయం రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడంలో ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. రైతులు తగిన తేమ శాతం కలిగిన, పరిశుభ్రమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. దళారులను ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయిస్తే నష్టం తప్పి, లాభాలు చేకూరుతాయని చెప్పారు. రైతుల సౌకర్యార్థం ఆలూర్ మండలంలోని ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.


# సరొగసీ - సమస్యలు!


మాతృత్వంలోని మధురిమ సెంటిమెంట్‌ను సొమ్ము చేసుకునేందుకు వీధికో ఫెర్టిలిటీ సెంటర్ వెలుస్తున్నది. ఆలస్యంగా పెండ్లిళ్లు కావడం, కాలుష్యం, జీవనశైలి ఇబ్బందులు, రకరకాల అనారోగ్య సమస్యల కారణంగా సహజ పద్ధతిలో గర్భం దాల్చడంలో సమస్యలున్నవారికి ఐవీఎఫ్, ఐయూఐ వంటి ప్రక్రియల ద్వారా మాతృత్వ భాగ్యాన్ని కలిగిస్తారు. కచ్చితమైన లెక్కలు తెలుసుకోవడం సాధ్యం కానప్పటికీ ఈ మార్కెట్ విలువ ఒక అంచనా ప్రకారం రూ.6,000 కోట్ల నుంచి రూ.25 వేల కోట్ల మధ్యన ఉంటుంది. ఈ ఫెర్టిలిటీ సెంటర్లలో ఇటీవలి కాలంలో సరొగసీ అనే మరో ప్రక్రియ వచ్చిచేరింది. దీనిని తెలుగులో 'అద్దె గర్భం' అంటున్నారు. మాతృత్వాన్ని బూటకంగా మార్చేసేది సరొగసీ అయితే, ఫెర్టిలిటీ సెంటర్లు ధనాశతో ఏకంగా సరొగసీనే బూటకంగా మార్చేస్తున్నాయని 'సృష్టి' ఉదంతం తెలియజేస్తున్నది. ఈ వివాదాస్పద ఐవీఎఫ్ సెంటర్ అద్దె గర్భం సేవల పేరిట బోలెడు డబ్బు వసూలు చేసి ఎవరి బిడ్డనో కొనుక్కువచ్చి కట్టబెట్టింది. సొంత సంతానం మీది మోజుతో తల్లిదండ్రులు సరొగసీ సేవలను ఎంచుకోగా, పదే పదే బిడ్డకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతుండటంతో డీఎన్ఏ పరీక్షలు చేయించారు. దీంతో ఆ బిడ్డ తమ సంతానమే కాదని బండారం బయటపడింది. ఈ కేంద్రాలపై నియంత్రణలు, తనిఖీలు ఎంత గొప్పగా ఉన్నాయో ఈ ఉదంతం తెలియజేస్తున్నది. మాతృత్వానికి మహోన్నతమైన స్థానమిచ్చే మన దేశంలో 'అద్దె-గర్భం' అనే రెండు మాటల కలయికే కొంచెం ఇబ్బందిగా అనిపిస్తుంది. వీటికోసం అనేకమంది విదేశాల నుంచి భారత్‌కు చాలామంది వస్తుండటంతో కృత్రిమ గర్భధారణ వ్యాపారం మూడు పువ్వు లూ ఆరు కాయలూ అన్నట్టుగా ఎదిగింది. గర్భాశయాన్ని రియల్ ఎస్టేట్ తరహాలో అద్దెకు ఇస్తుండటంతో మాతృత్వం మార్కెట్ సరుకైం ది. అదే సమయంలో అనేక సామాజిక సమస్యలు తలెత్తడంతో విదేశీయులకు సరొగసీ సేవలు అందించడాన్ని ప్రభుత్వం నిషేధించింది. 2021లో తెచ్చిన చట్టం కేవలం స్వదేశీయులకు దీన్ని పరిమితం చేసింది. అదీ ధనాశ లేకుండా కేవలం సద్భావనతో చేయాలనే ఆదర్శాన్ని అందులో ఘనంగా ప్రకటించింది. అంటే ఖర్చులు మాత్రం ఇస్తారు. గర్భానికి ఖరీదు కట్టి అద్దె చెల్లించడం ఉండదన్న మాట. సరొగసీ సేవలు ఇచ్చిపుచ్చుకునేవారి వయసు, అందుకు సంధానం చేసే ఫెర్టిలిటీ సెంటర్లలో అనుసరించాల్సిన పద్ధతులపై ఎన్నో నిబంధనలు అందులో ఉన్నాయి. కేం ద్రం చట్టమైతే తెచ్చింది కానీ, దాని అమలుపై అంతగా శ్రద్ధ చూపలేదు. దీని ఫలితమే తాజా గా సంచలనం సృష్టిస్తున్న నకిలీ సరొగసీ కేసు. ఈ నేపథ్యంలో ఫెర్టిలిటీ సెంటర్లలో జరుగుతు న్న అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. ఐవీఎఫ్ ప్రక్రియకు అవసరమైన అండాలు, వీర్యకణాలు లేని దంపతులకు వాటిని ఆయా కేంద్రాలు కొంత సొమ్ము తీసుకుని సరఫరా చేస్తాయి. వీటిని అధికారికంగా దాతల నుంచి కాకుండా పేదలు, నిస్సహాయ వర్గాల నుంచి సేకరిస్తున్నారు. ఐవీఎఫ్‌తో ఫలదీకరణం చెందిన పిండాన్ని గర్భంలో ప్రవేశపెట్టే ముందు పీజీటీ జన్యు పరీక్షలు జరుపుతున్నారో, లేదో తెలియదు. అసలు ఆ పరీక్షల్లో సిసలైన ఫలితాలు వస్తాయా, రావా అనేది మరో ప్రశ్న.



ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశం మనది. మొన్నటిదాకా చైనా దక్కించుకున్న మొదటి స్థానం ఇటీవలే భారత్ సొం తం చేసుకున్నది. జన సంపదకు కొదవ లేని దేశంలో కృత్రిమ గర్భధారణతో పిల్లల్ని కన డం అవసరమా? అనే వాదనలుండనే ఉన్నా యి. నిజానికి అనాథల సమస్యకూ, వారసుల ఆకాంక్షకూ దత్తత అనే పరిష్కారమార్గం ఉం డనే ఉన్నది. అయితే ఆచరణాత్మకత, సెంటిమెంట్ చాలా సందర్భాల్లో పరస్పర విరుద్ధ దిశల్లో పోతాయనేది తెలిసిందే. రక్తం పంచుకుపుట్టిన బిడ్డనే కావాలంటే సమస్యలు ఎదుర్కోక తప్పదు. ఈ పరిస్థితుల్లో ప్రామాణికమై న రీతిలో విధివిధానాలను మరింత కఠినంగా రూపొందించడం, వాటిని కచ్చితంగా అమలు చేయడం ఒక్కటే పరిష్కారం. అంతే తప్ప మాతృత్వాన్ని, సంతాన సౌభాగ్యాన్ని లాభసా టి వ్యాపారానికి బలిచేయడం ఎంతమాత్ర మూ సమర్థనీయం కాదు.

# థైరాయిడ్.. జీవక్రియల రారాజు





మనిషి శరీరంలో హార్మోన్లను సమతుల్యం చేయడంలో కీలకపాత్ర పోషించేదే థైరాయిడ్ గ్రంథి. ఇది సక్రమంగా పనిచేయకపోతే హార్మోన్లన్నీ అసమతుల్యంగా మారిపోతాయి. దీంతో శరీర భాగాలు సక్రమంగా పనిచేయవు. దీనివల్ల తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. అందువల్ల థైరాయిడ్%ెూ% పనితీరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ప్రస్తుతం అధిక రక్తపోటు (బీపీ), డయాబెటిస్ వ్యాధుల్లానే థైరాయిడ్ సమస్య కూడా సాధారణంగా మారిపోయింది. ఈ సమస్యకు కచ్చితమైన కారణాలు లేవు. ఒక్కసారి థైరాయిడ్ సమస్య తలెత్తిందంటే జీవిత కాలం మందులు వాడాల్సిందే. వివిధ అనారోగ్యాలకు దారితీసే థైరాయిడ్ సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచడానికి ప్రతి ఏటా మే 25న 'ప్రపంచ థైరాయిడ్ దినం'గా పాటిస్తున్నారు. దీన్ని పురస్కరించుకుని థైరాయిడ్ సమస్యలు ఎన్ని రకాలు, అవి రావడానికి కారణాలు, వాటి లక్షణాలు, థైరాయిడ్ వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, అందుబాటులో ఉన్న చికిత్స విధానాల గురించి తప్పకుండా తెలుసుకోవాలి.

%థైరాయిడ్ గ్రంథి మనిషి శరీర జీవక్రియల్లో కీలకపాత్ర పోషిస్తుంది. మెడ భాగంలో సీతాకోకచిలుక ఆకారంలో ఉండే ఈ గ్రంథి థైరాయిడ్ హార్మోన్లను విడుదల చేస్తుంది. ఇవి మానవ జీవక్రియల్లో%ెూ% అంటే, మనిషి పుట్టిన దగ్గరనుంచి మెదడు అభివృద్ధి, ఎత్తు పెరుగుదల, బాలికల్లో రజస్వల కావడానికి, స్త్రీలలో నెలసరి, గర్భం దాల్చడం వంటి వాటిలో కీలకపాత్ర పోషిస్తాయి. అయితే, థైరాయిడ్ సమస్యలు పురుషులతో పోలిస్తే స్త్రీలలోనే అధికంగా కనిపిస్తాయి. అందువల్లే మహిళలు గర్భధారణకు ముందు తప్పనిసరిగా థైరాయిడ్ పరీక్షలు చేయించుకోవాలి. లేకపోతే తల్లికి థైరాయిడ్ సమస్య ఉంటే పుట్టబోయే బిడ్డలో మెదడు వృద్ధి చెందకపోవచ్చు. సాధారణంగా గర్భం దాల్చిన 11-12 వారాల తర్వాతనే కడుపులో ఉన్న శిశువులో థైరాయిడ్ గ్రంథి ఏర్పడుతుంది. అంటే అప్పటివరకు పిండం అభివృద్ధి తల్లి థైరాయిడ్ గ్రంథిపైనే ఆధారపడి ఉంటుంది. గర్భధారణ సమయంలో తల్లి తీవ్రమైన థైరాయిడ్ సమస్యతో బాధపడుతూ ఉంటే దాని ప్రభావం కడుపులో శిశువు మెదడుపై పడుతుంది. వైద్యులను సంప్రదించాలి థైరాయిడ్ ఉన్న మహిళలు గర్భం దాల్చినప్పుడు వెంటనే ఎండోక్రైనాలజిస్టును సంప్రదించాలి. వాళ్లు సూచించిన ప్రకారం థైరాయిడ్ పరీక్షలు చేయించుకోవాలి. ఎందుకంటే గర్భం దాల్చిన థైరాయిడ్ బాధిత గర్భిణులకు థైరాయిడ్ డోస్ వారి ఆరోగ్యస్థితి ఆధారంగా మార్చాల్సి ఉంటుంది. అంతేకాకుండా వారిని వైద్యులు సాధారణ గర్భిణుల కంటే జాగ్రత్తగా పర్యవేక్షించాల్సి ఉంటుంది.

థైరాయిడ్ లోపంతో అనారోగ్య సమస్యలు: ఎదుగుదల లోపిస్తుంది. బాలికలు రజస్వల కాకపోవడం. పిల్లలు ఎత్తు పెరగకపోవడం. గర్భధారణలో అవరోధాలు.

థైరాయిడ్‌లో రకాలు: ప్రధానంగా థైరాయిడ్‌లో మూడు రకాల రుగ్మతలు ఉంటాయి. 1. హైపో థైరాయిడ్, 2. హైపర్ థైరాయిడ్, 3. థైరాయిడ్ క్యాన్సర్. థైరాయిడ్ సమస్యను సకాలంలో గుర్తించి చికిత్స అందిస్తే రుగ్మతను నియంత్రణలో ఉంచవచ్చు. థైరాయిడ్ సమస్య ఉన్నవారికి ఎలాంటి పథ్యం అవసరం ఉండదు. ఎలాంటి ఆహార నియమాలు పాటించాల్సిన పనిలేదు. అన్నిరకాల ఆహార పదార్థాలు తీసుకోవచ్చు.

1. హైపో థైరాయిడ్: థైరాయిడ్ గ్రంథి నుంచి వెలువడే హార్మోన్ల స్థాయులు రక్తంలో సాధారణం కంటే తక్కువగా ఉండే పరిస్థితి హైపో థైరాయిడ్ లేదా లో థైరాయిడ్. ఈ సమస్యను రక్త పరీక్ష ద్వారా నిర్ధారిస్తారు.

లక్షణాలు: బరువు పెరగడం. నీరసంగా, డల్‌గా ఉండటం. వెంట్రుకలు రాలిపోవడం. మహిళల్లో నెలసరి సక్రమంగా రాకపోవడం. గర్భధారణ సమస్యలు. మెడ దగ్గర వాపు. పిల్లల్లో హైపో థైరాయిడ్ లక్షణాలుఎదుగుదల లేకపోవడం. మెదడులో పరిపక్వత రాకపోవడం. బాలికల్లో రజస్వల సమస్య.

2. హైపర్ థైరాయిడ్: రక్తంలో ఉండాల్సిన మోతాదు కంటే ఎక్కువ స్థాయిలో థైరాయిడ్ హార్మోన్లు ఉండటమే హైపర్ థైరాయిడ్. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే శరీరంలో జీవక్రియలు దెబ్బతిని తీవ్ర అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది.

లక్షణాలు: బరువు పెరిగిపోవడం. ఊబకాయం రావడం.గుండెలో దడ. గుండె వేగంగా కొట్టుకోవడం. ఎక్కువగా ఆకలి వేయడం. కాళ్లు చేతులు వణకడం. వెంట్రుకలు రాలిపోవడం. స్త్రీలలో నెలసరి సమస్యలు. గర్భధారణ సమస్యలు. అలసట. నీళ్ల విరేచనాలు. సరిగ్గా నిద్ర పట్టదు.

ప్రధాన కారణాలు: ఆటో ఇమ్యూనిటీ అనేది సర్వసాధారణ కారణంగా చెప్పవచ్చు. అంటే మన శరీరం మన కణజాలానికి వ్యతిరేకంగా యాంటిబాడీస్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీనివల్ల థైరాయిడ్ గ్రంథి పనితీరు దెబ్బతింటుంది. దానినుంచి విడుదలయ్యే హార్మోన్లలో వ్యత్యాసాలు ఏర్పడతాయి. వీటివల్ల హైపో లేదా హైపర్ థైరాయిడ్ సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలుంటాయి. అయితే ఈ ఆటో ఇమ్యూనిటీ సమస్య వంశ పారంపర్యంగా వచ్చే అవకాశం ఉంటుంది. అదికాకుండా ఏదైనా వైరల్ ఇన్ఫెక్షన్ వల్ల కూడా థైరాయిడ్ వచ్చే అవకాశాలు ఉంటాయి. శరీరంలో అయోడిన్ స్థాయులు తగ్గితే కూడా థైరాయిడ్ సమస్య ఏర్పడుతుంది. థైరాయిడ్ సమస్యలకు వయసుతో సంబంధం లేదు. ఏ వయసు వారికైనా రావచ్చు. కడుపులో ఉన్నప్పుడు శిశువుకు థైరాయిడ్ గ్రంథి సరిగ్గా పరిపక్వత చెందకపోతే ఆ శిశువుకు పుట్టుకతోనే థైరాయిడ్ సమస్య వచ్చే అవకాశం ఉంటుంది. నవజాత శిశువుల్లో థైరాయిడ్ లక్షణాలు కనిపించవు. కాబట్టి, పుట్టిన వెంటనే శిశువుకు కచ్చితంగా థైరాయిడ్ పరీక్షలు కూడా చేస్తారు.

నిర్ధారణ పద్ధతులు: థైరాయిడ్ సమస్యను రక్తపరీక్షల ద్వారా నిర్ధారిస్తారు. సాధారణంగా థైరాయిడ్ హార్మోన్లను టీ3, టీ4, టీఎస్‌హెచ్ (థైరాయిడ్ స్టిమ్యులేటింగ్ హార్మోన్)గా పిలుస్తారు. థైరాయిడ్ టెస్టులు చేసినప్పుడు టీ3, టీ4, టీఎస్‌హెచ్ విలువల ఆధారంగానే రోగికి ఏరకమైన థైరాయిడ్ ఉందో నిర్ధారిస్తారు. టీ3, టీ4 తక్కువగా ఉండి, టీఎస్‌హెచ్ ఎక్కువగా ఉంటే వారికి లో థైరాయిడ్ లేదా హైపో థైరాయిడ్ ఉన్నట్టుగా నిర్ధారిస్తారు. అదే హైపర్ థైరాయిడ్ రోగుల్లో అయితే టీ3, టీ4 ఎక్కువగా ఉండి, టీఎస్‌హెచ్ తక్కువగా ఉంటుంది. థైరాయిడ్ గ్రంథిలో వాపు ఉంటే అల్ట్రాసౌండ్ స్కానింగ్ ద్వారా నిర్ధారిస్తారు.

చికిత్సా విధానం: థైరాయిడ్ స్థాయిలు, వాటికి సంబంధించిన యాంటిబాడీస్ ఆధారంగా చికిత్స చేయాల్సి ఉంటుంది. సాధారణంగా థైరాయిడ్ లక్షణాలు ఉండి, టీఎస్‌హెచ్ స్థాయులు ఎక్కువగా ఉంటే వెంటనే చికిత్స మొదలుపెట్టాలి. ఒక్కసారి థైరాయిడ్ చికిత్స ప్రారంభిస్తే ఇక జీవితాంతం తీసుకోవాల్సి ఉంటుంది. హైపో థైరాయిడ్, హైపర్ థైరాయిడ్ రోగులకు చికిత్సా విధానం వేర్వేరుగా ఉంటుంది. లో థైరాయిడ్ రోగులకు 'థైరాక్సిన్' అనే థైరాయిడ్ హార్మోన్ మాత్రలు ఇస్తారు. రోగి రక్తంలోని థైరాయిడ్ విలువల ఆధారంగా మాత్రల డోసు సూచిస్తారు. ఇక హైపర్ థైరాయిడ్ రోగులకు మూడు రకాల చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఒకటి థైరాయిడ్ మాత్రలు ఇవ్వడం. రెండోది 'రేడియో అయోడిన్ అబ్లేషన్' ఇస్తారు. ఇది చుక్కల మందు రూపంలో ఉంటుంది. ఈ మందు వేయడం వల్ల అధిక పరిమాణంలో ఉన్న థైరాయిడ్ హార్మోన్లు సాధారణ స్థాయికి వస్తాయి. థైరాయిడ్ గ్రంథిలో వాపు వచ్చి పరిమాణం పెరిగినప్పుడు శస్త్రచికిత్స చేయాల్సి ఉంటుంది. అయితే గ్రంథి పరిమాణం పెద్దగా ఉన్న ప్రతి ఒక్కరికీ సర్జరీ అవసరం ఉండదు. కొంతమందికి మాత్రమే కొన్ని సందర్భాలలో శస్త్రచికిత్స అవసరమవుతుంది.




# సప్లిమెంట్లు.. సపరేటు!

ఈ మధ్యకాలంలో చాలామంది 'సప్లిమెంట్లు' తీసుకుంటున్నారు. ఆహారంతో శరీరానికి తగినన్ని పోషకాలు అందక.. మాత్రలను ఆశ్రయిస్తున్నారు. అయితే, మహిళల వయసును బట్టి.. పోషకాల అవసరాలు వేరు వేరుగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. టీనేజర్లతో పోలిస్తే.. మెనోపాజ్‌కు చేరిన మహిళల శరీర తత్వం వేరుగా ఉంటుందని అంటున్నారు. కాబట్టి, సప్లిమెంట్లు కూడా సపరేటుగా తీసుకోవాలని సలహా ఇస్తున్నారు. టీనేజీ అమ్మాయిలకు ఐరన్, కాల్షియం ఎక్కువ అవసరం. నెలసరి సమయంలో వీరు రక్తం ఎక్కువగా కోల్పోతారు. కాబట్టి, ఐరన్.. రక్తహీనతను తగ్గిస్తుంది. అదే సమయంలో కాల్షియం.. ఎముకల అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది.

పెళ్లయిన మహిళలకు ఫోలిక్ యాసిడ్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ డి చాలా అవసరం. ముఖ్యంగా.. గర్భధారణ కోసం న్యూరల్ ట్యూబ్ లోపాల నివారణకు ఫోలిక్ యాసిడ్ ఎక్కువగా తీసుకోవాలి. ఇక హార్మోన్ల సమతుల్యతకు ఒమేగా-3 సహాయపడుతుంది. కాల్షియం శోషణకు విటమిన్ డి.. సహకరిస్తుంది. రోగ నిరోధక శక్తిని బలపరుస్తుంది. గర్భధారణ సమయంలో ఐరన్, డీహెచ్ఏ,

ఫోలిక్ యాసిడ్‌తోపాటు అయోడిన్‌తో కూడిన ప్రీనేటల్ మల్టీవిటమిన్లను తీసుకోవడం మంచిది. ఇవి గర్భస్థ శిశువులో మెదడు పెరుగుదలకు తోడ్పడతాయి. ప్రసవ సమస్యలను నివారించడంలో సాయపడతా యి.పెరిమెనోపాజ్, మెనోపాజ్ దశలో ఉన్న మహిళల్లో ఎముకల సాంద్రత తగ్గడం, మానసిక స్థితిలో మార్పులు రావడం, అలసట పెరగడం వంటి సమస్యలు చుట్టుముడతాయి. ఇలాంటి సమయంలో విటమిన్ బి, డి, కాల్షియం, మెగ్నీషియం చాలా అవసరం.ఇక వృద్ధులు విటమిన్ బి12, డి3తోపాటు కాల్షియం సప్లిమెంట్లు తీసుకోవాలి. ఇవి బోలు ఎముకల వ్యాధిని ఎదుర్కోవడంలో సాయపడతాయి. నాడీవ్యవస్థ ఆరోగ్యానికి హామీ ఇస్తాయి.



# ఈ నట్స్‌ను ఎప్పుడైనా చూశారా..?

## అనేక అద్భుతాలు చేస్తాయి.. విడిచిపెట్టకుండా తినండి..!

నట్స్.. ఈ పేరు చెప్పగానే మనకు బాదం, జీడిపప్పు, వాల్ నట్స్ గుర్తుకు వస్తాయి. కానీ మనకు తెలియని ఇంకా ఎన్నో రకాల నట్స్ మనకు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో మెకడేమియా నట్స్ కూడా ఒకటి. ఇవి వెన్న రుచిని కలిగి ఉంటాయి. క్రీమ్ లాగా అనిపిస్తాయి. ఎంతో రుచిగా ఉండడమే కాదు అనేక పోషకాలను కూడా అందిస్తాయి. మెకడేమియా నట్స్‌లో క్యాలరీలు, ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఈ నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మెకడేమియా నట్స్‌లో మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. ఈ కొవ్వులు మన శరరీంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

ఆర్థరైటిస్ ఉన్నవారికి..: మెకడేమియా నట్స్‌లో
ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, పొటాషియం శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఈ నట్స్ మేలు చేస్తాయి. మెకడేమియా నట్స్‌లో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్లేవనాయిడ్స్, టోకోట్రియనోల్స్ జాబితాకు చెందుతాయి.


అలాగే ఈ నట్స్‌లో విటమిన్ ఇ కూడా అధికంగానే ఉంటుంది. ఇవన్నీ శరీరానికి హాని చేసే ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీని వల్ల క్యాన్సర్, డయాబెటిస్, నాడీ సంబంధ సమస్యలు రాకుండా ఉంటాయి. ఈ నట్స్‌లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు శరీరంలోని వాపులను తగ్గిస్తాయి. నొప్పుల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. దీంతో ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

మెదడు పనితీరుకు..: మెకడేమియా నట్స్‌లో ఒమెగా 7 తోపాటు ఒమెగా 9 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి మెదడు పనితీరును మెరుగు పరుస్తాయి. మెదడు యాక్టివ్‌గా ఉండేలా చేస్తాయి. దీంతో మతిమరుపు తగ్గుతుంది. చిన్నారులు అయితే చురుగ్గా పనిచేస్తారు. మెదడు యాక్టివ్‌గా మారి చదువుల్లో రాణిస్తారు. తెలివితేటలు పెరుగుతాయి. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. డిప్రెషన్, ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలు ఉన్నవారు ఈ నట్స్‌ను తింటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఈ నట్స్‌ను తినడం వల్ల మూడ్ మారుతుంది. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది.

బరువు తగ్గేందుకు..: అధిక బరువు ఉన్నవారికి ఈ నట్స్‌ను వరం అనే చెప్పవచ్చు. ఈ నట్స్‌లో క్యాలరీలు, కొవ్వులు అధికంగా ఉన్నప్పటికీ ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బరువు తగ్గేలా చేస్తాయి. రోజూ గుప్పెడు మెకడేమియా నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే శరీరంలోని కొవ్వు కరుగుతుందని, అధిక బరువు తగ్గుతారని సైంటిస్టులు చేపట్టిన పరిశోధనల్లో తేలింది. ఈ నట్స్ వల్ల శరీర మెటబాలిజం మెరుగు పడి కొవ్వు కరుగుతుంది. ఫలితంగా బరువు తగ్గి నియంత్రణలో ఉంటుంది. మెకడేమియా నట్స్‌ను తింటే జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల షుగర్ లెవల్స్‌ను సైతం తగ్గించుకోవచ్చు. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇలా మెకడేమియా నట్స్ వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# ప్రకృతి మనకు అందించిన వరం.. నేరేడు చెట్టు..

## దీని ఆకులతో ఏయే లాభాలు కలుగుతాయంటే..?



ఈ సీజన్‌లో మనకు అధికంగా లభించే పండ్లలో నేరేడు పండ్లు కూడా ఒకటి. గ్రామీణ ప్రాంతాల్లో మనకు ఇవి విరివిగా లభిస్తాయి. చాలా మంది ఇళ్లలో చెట్లు ఉంటాయి కనుక డబ్బు పెట్టకుండానే ఈ పండ్లను తినవచ్చు. నగరాలు, పట్టణాల్లో ఉండేవారు తమకు అందుబాటులో ఉన్న వర్తకుల వద్ద ఈ పండ్లను కొని తినాల్సి ఉంటుంది. అయితే ఈ పండ్లు అందించే ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు. ఇక నేరేడు పండ్లు మాత్రమే కాదు ఈ చెట్టు ఆకులు కూడా మనకు ఎంతగానో పనిచేస్తాయి. ముఖ్యంగా ఆయుర్వేద ప్రకారం ఈ ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి మనకు కలిగే వ్యాధులను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. నేరేడు ఆకులతో అనేక రకాల అనారోగ్య సమస్యలను తగ్గించుకోవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

షుగర్ నియంత్రణకు..: డయాబెటిస్ ఉన్నవారికి నేరేడు ఆకులు ఒక వరంగానే చెప్పవచ్చు. నేరేడు ఆకుల్లో జాంబోలైన్, జాంబోసైన్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర నెమ్మదిగా విడుదల అయ్యేలా చేస్తాయి. దీంతో షుగర్ కంట్రోల్ అవుతుంది. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. నేరేడు ఆకులను తీసుకోవడం వల్ల ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. నేరేడు ఆకుల నుంచి రసం తీసి పావు టీస్పూన్ మోతాదులో భోజనానికి ముందు సేవించవచ్చు. లేదా ఈ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజుకు 2 సార్లు భోజనానికి 30 నిమిషాల ముందు ఒక కప్పు మోతాదులో తాగుతుండాలి. ఇలా చేస్తుంటే డయాబెటిస్ అదుపులో ఉంటుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

జీర్ణ సమస్యలకు..: నేరేడు ఆకుల్లో ఉండే సమ్మేళనాలు జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. నేరేడు ఆకులతో తయారు చేసిన నీళ్లను తాగితే విరేచనాల నుంచి బయట పడవచ్చు. పేగుల్లో మలం సరిగ్గా కదులుతుంది. మలబద్దకం సైతం తగ్గుతుంది. నేరేడు ఆకుల నీళ్లను తాగడం వల్ల జీర్ణాశయంలో పలు ఎంజైమ్‌లతోపాటు బయో యాక్టివ్ సమ్మేళనాలు ఉత్పత్తి అవుతాయి. ఇవి కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి, అసిడిటీ వంటి సమస్యల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. నేరేడు ఆకుల్లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నోరును ఆరోగ్యంగా ఉంచుతాయి. నేరేడు ఆకులను నేరుగా నమిలి తింటుండాలి. దీంతో నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి.

ఆర్థరైటిస్ నొప్పులకు..: నేరేడు ఆకుల్లో ఉండే బయో యాక్టివ్ సమ్మేళనాలు, ఫ్లేవనాయిడ్స్ యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా కూడా పనిచేస్తాయి. అందువల్ల ఈ ఆకులతో తయారు చేసిన నీళ్లను తాగుతున్నా లేదా ఈ ఆకుల పేస్ట్‌ను వేసి కట్టు కడుతున్నా ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. వాపులు కూడా తగ్గుతాయి.

అలాగే నేరేడు ఆకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకోవచ్చు. నేరేడు ఆకుల నీళ్లను రోజూ తాగడం వల్ల శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది. ఇలా నేరేడు పండ్లు మాత్రమే కాదు, నేరేడు చెట్టు ఆకులు కూడా మనకు ఎంతో మేలు చేస్తాయి.

# పునర్నిర్మాణం అంత ఈజీ కాదు



## గాజాలో ఎక్కడ చూసినా విధ్వంసమే
## కుప్పలు కుప్పలుగా పడి ఉన్న శిథిలాలు
## ఇజ్రాయిల్ మారణహోమం మూల్యం 70 బిలియన్ డాలర్లు

గాజా : ఇజ్రాయిల్ మారణహోమం కారణంగా చెట్టుకొకరు పుట్టకొకరుగా చెల్లాచెదురై ఇతర ప్రాంతాల్లో తలదాచుకుంటున్న వేలాది మంది గాజా వాసులు కాల్పుల విరమణ తర్వాత తిరిగి స్వస్థలాలకు చేరుకుంటున్నారు. కానీ అక్కడి దృశ్యాలు వారిని కలచివేస్తున్నాయి. జనావాసాలన్నీ ఇజ్రాయిల్ దాడిలో ఎప్పుడో నేలమట్టమయ్యాయి. ఇప్పుడక్కడ శిథిలాలు మాత్రమే దర్శనమిస్తున్నాయి. సర్వం కోల్పోయిన బాధితులకు ఇళ్లు నిర్మించి ఇవ్వడం, వ్యాపారాలను తిరిగి ప్రారంభించడం, మూతపడిన సంస్థలను తెరవడం, జనజీవనాన్ని గాడిలో పెట్టడం%ౌ%ఈ పనులు అంత తేలికగా పూర్తయ్యేవి కావు. గాజాలో ఇజ్రాయిల్ సాగించిన విధ్వంసం కారణంగా 70 బిలియన డాలర్ల నష్టం జరిగిందని ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది.

శిథిలాల కుప్పలు: గాజా ప్రాంతంలో 84 శాతం మేర విధ్వంసం జరిగిందని పాలస్తీనియన్ల కోసం ఐరాస చేపట్టిన అభివృద్ధి కార్యక్రమానికి ప్రత్యేక ప్రతినిధిగా వ్యవహరిస్తున్న జాకో సిల్లియర్స్ చెప్పారు. గాజా సిటీ వంటి కొన్ని ప్రాంతాల్లో దీని స్థాయి 92 శాతం వరకూ ఉంది. ఇప్పుడు అక్కడ ఎక్కడ చూసినా శిథిలాలే కన్పిస్తున్నాయి. గాజాలో 60 మిలియన్ టన్నుల శిథిలాలు పేరుకుపోయాయని ఓ అంచనా. పునర్నిర్మాణ పనులు చేపట్టాలంటే ముందుగా యుద్ధం మిగిల్చిన శిథిలాల కుప్పలను తొలగించాల్సి ఉంటుంది. దారుణమేమంటే ఈ శిథిలాలలో ఆవాసాల అవశేషాలే కాదు%ౌ%మానవ కళేబరాలు, పేలని బాంబులు కూడా ఉన్నాయి. ముందుగా వాటిని జాగ్రత్తగా తొలగించి ధ్వంసం చేయాల్సిన అవసరం ఉంది. తొలగించిన భవన శిథిలాలను నిర్మాణాలకు పునాదులుగా ఉపయోగించుకోవచ్చు. కానీ ఆవాసాల నిర్మాణానికి పెద్ద ఎత్తున సామగ్రిని దిగుమతి చేసుకోవాల్సి ఉంటుంది.

మౌలిక వసతులపై దృష్టి: శిథిలాల తొలగింపు భగీరథ ప్రయత్నమే. ఆ పని పూర్తయిన తర్వాత నీరు, పారిశుధ్యం, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టాల్సి ఉంటుంది. గాజా ప్రజలకు తక్షణమే సురక్షితమైన తాగునీరు అందించాలి. 2023 సెప్టెంబర్ 7వ తేదీ తర్వాత ఈ ప్రాంతంలోని 600 నీరు, పారిశుధ్య సౌకర్యాలు ధ్వంసమవడమో లేదా దెబ్బతినడమో జరిగింది. మురుగునీటి యాజమాన్యం కూడా చాలా ముఖ్యమైనదే. అది సరిగా లేకుంటే వ్యాధులు ప్రబలుతాయి. గాజాలో డయేరియా వ్యాధి ఎక్కువగా ఉంది. ఇది చిన్నారుల ప్రాణాలను హరిస్తుంది. కొన్ని చోట్ల కలరా ముప్పు కూడా పొంచి ఉంది. గాజాలో ఆరు మురుగు నీటి శుద్ధి ప్లాంట్లు ఉండగా అవన్నీ ఇజ్రాయిల్ దాడిలో పూర్తిగా ధ్వంసమయ్యాయి. రక్షిత మంచినీరు అందించే ప్లాంట్లు కూడా దెబ్బతిన్నాయి. ఇప్పుడు పనులు ఎక్కడి నుంచి మొదలు పెట్టాలో అర్థం కావడం లేదని సహాయ సిబ్బంది అంటున్నారు.

దశాబ్దాలు పట్టొచ్చు: ఇక ఇజ్రాయిల్ దాడిలో నేలమట్టమైన ఆవాసాలకు లెక్కే లేదు. గాజాలో 2,82,904 ఇళ్లు, అపార్ట్‌మెంట్లు దెబ్బతినడమో లేదా ధ్వంసం కావడమో జరిగిందని ఐరాస ఉపగ్రహ కేంద్రం తెలిపింది. అయితే ఇంతకంటే ఎక్కువ విధ్వంసమే జరిగిందని చెబుతున్నారు. గాజా నగరంలో హమాస్ పాలనలో ఉన్న ఓ మున్సిపాలిటీలో 90 శాతం రహదారులు పనికి రాకుండా పోయాయి. గాజాలో జనావాసాల నిర్మాణానికి దశాబ్దాల సమయం పట్టవచ్చు. గాజాలో విద్యుత్ పరిస్థితి అయితే మరింత ఘోరంగా ఉంది. యుద్ధం ప్రారంభం కావడానికి ముందే అక్కడ సంక్షోభం నెలకొంది. గాజాలో ప్రతి రోజూ కొద్ది గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా జరిగేది. ఇజ్రాయిల్ నుంచి సరఫరాలు ఆగిపోయాయి. ఇంధన కొరత కారణంగా గాజా పవర్ ప్లాంటు మూతపడింది. సౌర విద్యుత్ సౌకర్యాలు దెబ్బతిన్నాయి. గ్రిడ్ పనిచేయకపోవడంతో డీజిల్ జనరేటర్లు, సోలార్ ప్యానల్స్‌పై ఆధారపడాల్సిన పరిస్థితి. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి 80 శాతానికి పైగా విద్యుదుత్పత్తి, పంపిణీ వ్యవస్థలు ధ్వంసమయ్యాయి.

దెబ్బతిన్న పంటలు%ౌ%మూతపడ్డ బడులు:యుద్ధంతో వ్యవసాయ రంగం పూర్తిగా కుదేలైపోయింది. గాజా స్ట్రిప్‌లో 82.4 శాతం వార్షిక పంటలు, 97 శాతానికి పైగా చెట్ల పంటలకు నష్టం వాటిల్లింది. మానవతా సాయంపై దీర్ఘకాల ఆంక్షలతో ఆహార భద్రత కరువైంది. గాజా నగరాన్ని సెప్టెంబరులో కరువు ప్రాంతంగా ప్రకటించారు. యుద్ధానికి ముందు గాజా జనాభాలో దాదాపు సగం మంది 18 సంవత్సరాల లోపు వయసున్న వారే. కాబట్టి జనజీవనం తిరిగి సాధారణ స్థాయికి చేరుకోవాలంటే వెంటనే పాఠశాలల నిర్మాణాన్ని చేపట్టాల్సి ఉంటుంది. యుద్ధ సమయంలో నిర్వాసితులకు పాఠశాలల్లోనే పునరావాసం కల్పించారు. దీంతో ఇజ్రాయిల్ దళాలు వాటిని లక్ష్యంగా చేసుకొని బాంబు దాడులు జరిపాయి. ఇప్పుడు 91.8 శాతం పాఠశాల భవనాలను పూర్తిగా పునర్నిర్మించడమో లేక వాటికి భారీగా మరమ్మతులు చేయడమో జరగాల్సి ఉంది.

# దేశంలో తగ్గిన ఏనుగులు
## తాజా సర్వే వెల్లడి



న్యూఢిల్లీ : దేశ వ్యాప్తంగా అడవి ఏనుగుల సంఖ్య గణనీయంగా తగ్గింది. కేంద్ర ప్రభుత్వ అటవీ,పర్యావరణ శాఖ విడుదల చేసిన తాజా సర్వే నివేదికలో ఈ విషయం వెల్లండైంది. ఈ నివేదిక ప్రకారం దేశ వ్యాప్తంగా 22,446 ఏనుగులు మాత్రమే ఉన్నట్లు వెల్లడైంది. 2017 గణాంకాలతో పోలిస్తే 18శాతం తక్కువగా నమోదు కావడం గమనార్హం. ప్రపంచవ్యాప్తంగా ఆమోదించిన 'డిఎన్ఎ ఆధారిత' పద్ధతిలో తాజా సర్వే ను నిర్వహించారు. మన దేశంలో ఈ పద్ధతిలో సర్వే నిర్వహించడం ఇదే మొదటి సారి. ఈ నేపథ్యంలో ఇకనుండి భవిష్యత్ గణాంకాలకు ఈ ఏడాది (2025 సంవత్సరపు) సర్వేనే బేస్‌గా తీసుకోవాలని నిర్ణయించారు. తాజా సర్వే ప్రకారం పశ్చిమ కనుమలు ప్రాంతంలో అత్యధికంగా 11,934 ఏనుగులు ఉండగా, ఈశాన్య బ్రహ్మపుత్ర దట్టమైన అటవీ ప్రాంతాల్లో 6,559 ఏనుగులు ఉన్నట్టు లెక్కించారు. శివాలిక్, గంగా సమతలాలు 2,062ఏనుగులు, మధ్య భారతదేశం, తూర్పు కనుమల్లో కలిపి
1,891 ఏనుగులు ఉన్నట్లు తేలింది. రాష్ట్రాల వారీగా చూస్తే ఒక్క తమిళనాడు మినహా మిగిలిన అన్ని రాష్ట్రాల్లోనూ ఏనుగుల సంఖ్యలో తగ్గుదల నమోదైంది. కర్నాటకలో అత్యధికంగా 6013 ఏనుగులు ఉన్నట్లు తాజా సర్వేలో తేలింది. ఈ రాష్ట్రంలో2017లో
6049ఉన్నాయి.అస్సాంలో 2017 లో 5719 ఉండగా తాజా సర్వేలో4159, తమిళనాడులో 2017లో 2761ఏనుగులు ఉండగా, ప్రస్తుతం 3136 ఉన్నట్లు తేలింది. కేరళలో 2017లో 3054 ఏనుగులు ఉండగా ప్రస్తుతం 2785 ఉన్నాయి. మన రాష్ట్రంలో 2017లో150 నుండి 200 వరకు ఉంటాయని అంచనా వేయగా ప్రస్తుతం వాటి సంఖ్య 120కి తగ్గింది. అడవుల నరికివేత, గనుల విస్తరణ,మనుష్యులు-ఏనుగుల మధ్య ఘర్షణలు పెరగడం ఏనుగుల సంఖ్య తగ్గడానికి కారణంగాభావిస్తున్నారు.

### దారి కనిపించకుండా పిచ్చి మొక్కలతో నిండిన

# కొండగట్టు అంజన్న మెట్ల దారి

## -భక్తుల రాకపోకలకు ఇబ్బంది కలిగిన పట్టించుకోని ఆలయ అధికారులు



**చొప్పదండి,తెలంగాణ దిశ:** భక్తుల ఆరాధ్య దైవం శ్రీ రాముని ఆంజనేయస్వామి ఆనవాల్లు కలిగి ప్రతి నిత్యం భక్తులతో పోటెత్తుతున్న కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఆలయ అధికారుల నిర్లక్ష్యం కల్లకు కొట్టినట్లు కనబడుతోంది. రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రం చుట్టూ అడవి కొండలతో దట్టమైన చెట్లు పొదలతో ఉన్న తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని మల్యాల మండలం ముత్యం పేట గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న భక్తుల కొంగు బంగారం కొండగట్టు ఆంజనేయస్వామి పుణ్య క్షేత్రం దర్శించడానికి తెలంగాణ రాష్ట్రం నుండి కాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాల నుండి భక్తులు దైవదర్శనం కోసం ఆలయానికి తరలివస్తుంటారు.పురాతన సనాతన ధర్మం ఆనవాల్లు కలిగిన ఈ పుణ్యక్షేత్రం దర్శించుకోవడానికి వాహనాల రాకపోకలకు దొంగల మర్రి నుండి జే ఎన్ టి యు మీదుగా ప్రధాన దారి ఉన్నప్పటికీ భక్తుల విశ్వాసం, నమ్మకం భక్తులు మొక్కులు తీర్చుకోవడానికి కరీంనగర్ జిల్లా జగిత్యాల జిల్లా ప్రధాన రహదారిలోని కొండగట్టు స్టేజీపై వాహనాల ద్వారా వచ్చిన భక్తులు కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకోవడం కొరకు మెట్లదారిన కాలి నడకన నడిచి వెల్లాలనే కోరికతో వేలాది మంది భక్తులు మెట్లదారి నుండి నడిచి గుట్ట పైకి వెళుతుంటారు. మెట్లదారి ప్రధాన ద్వారం నుండి పైకి ఎక్కడానికి గతంలో కొందరు ధాతలు భక్తులు,ఆలయ అధికారులు మెట్లను నిర్మించినప్పటికి మెట్లదారి వెంట నడవాడికి చుట్టూ పెరిగిన పిచ్చి చెట్లు,పగిలిన మెట్లతో ఇబ్బందిగా తయారు కావడమే కాకుండా విష పాములు, జంతువులు వస్తాయనే భయంతో చాలామంది భక్తులు నడవలేక పోతున్నారు. మెట్లదారి నుండి చివరి వరకు వెళ్లినప్పటికి చివరగా దారి వెంట మలమూత్రాలతో దుర్వాసన వెదజల్లుతూ ఉండటం చూస్తుంటే ఆలయ అధికారుల నిర్లక్ష్య వైఖరి కనిపిస్తుంది అని పలువురు భక్తులు అంటున్నారు. కేవలం హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా మాత్రమే కొంత వరకు మరమ్మతులు చేపట్టి తర్వాత వదిలేస్తున్నారు. ఈ పరిస్థితితో మెట్లదారి నుండి నడిచి గుట్ట పైకి వెల్లడానికి భక్తులు భయపడుతున్నారు.. కాబట్టి ఇప్పటికైనా ఆలయ అధికారులు, అభివృ ద్ధి కమిటీ సభ్యులు, సంబంధిత ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుని శాశ్వత మరమ్మతులు చేపట్టి దేవాలయ ప్రతిష్టను కాపాడి భక్తుల విశ్వాసం కోల్పోకుండా చూడాలని భక్తులు కోరుతున్నారు.

# పరకామణి పాపం ఎవరిది?

**తిరుమల,తెలంగాణ దిశ:** దేవ దేవుడి సన్నిధి. ఏడు కొండల వాడి ఖజానా. శేషాద్రివాసుడి హుండీ లెక్కించే అవకాశమే అదృష్టం. కానీ అందులో కూడా చేతివాటం ప్రదర్శించి పాపం అంటగట్టుకున్నారు కొందరు. తిరుమల తిరుపతి దేవస్థానం పరకామణి విభాగంలో జరిగిన దొంగతనం కేసు మళ్లీ లైమ్‌లైట్‌లోకి వచ్చింది. అప్పటి ఉద్యోగి రవికుమార్ 920 డాలర్లు కొట్టేశారని టీటీడీ విజిలెన్స్ అధికారులు ఏప్రిల్ 2023లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే ఏడాది సెప్టెం బర్‌లో లోక్ అదాలత్ ముందు రవికుమార్‌తో రాజీ కుదిరింది.ఈ రాజీ నిర్ణయం చట్టపరంగా ఎంతవరకు కరెక్ట్ అన్న వివాదం మొదలైంది. ఈ చోరీపై పూర్తిస్థాయి దర్యాప్తు జరగలేదని..ఓ జర్నలిస్టు హైకోర్టులో పిటిషన్ వేయడంతో మళ్లీ చర్చ స్టార్ట్ అయింది. పరకా మణి చోరీ కేసుకు సంబంధించి..ఖజానా రికార్డులు, రాజీ ఒప్పంద పత్రాలు సీజ్ చేయాలని హైకోర్టు సూచించింది. అయితే పోలీస్ అధికారులు కోర్టు ఆదేశాలను పాటించలేదని లేటెస్ట్‌గా న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏకంగా పోలీస్ స్టేషన్లనే మూసివేయండి అంటూ ఘాటుగా స్పందించింది. దీంతో వెంటనే సీఐడీ అధికారులు రంగంలోకి దిగారు. పరకామణి కేసుకు సంబంధించి టీటీడీ పాలక మండలి తీర్మానాలు.. లోక్ అదాలత్‌లో రాజీ చేసిన ఫైల్స్ అన్ని పరిశీలించారు సీఐడీ అధికారులు. ఆ డాక్యుమెంట్స్ అన్నీ సీజ్ చేశారు. సీసీ పుటేజీను కూడా పరిశీలిస్తున్నామని అధికారులు చెప్తున్నారు. పరకామణి చోరీ కేసు నమోదైన తిరుమల వన్ టౌన్ పీఎస్‌లో రికార్డుల పరిశీలించారు.లోక్ అదాలత్‌లో రాజీ తర్వాత..పరకామణి లెక్కింపులో చోరీ చేసిన రవికుమార్..టీటీడీకి రూ.14 కోట్ల విలువైన ఆస్తులను విరాళంగా ఇచ్చినట్లు గుర్తించారు. అయితే రాజీ ద్వారా నిందితుడిపై చర్యలు నిలిపివేయడమే పెద్ద వివాదం అవుతోంది. ఈ విషయంపై ఇప్పటికే టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్‌రెడ్డి ఈ మధ్యే ప్రెస్‌మీట్ పెట్టి మరీ అప్పటి టీటీడీ పెద్దలపై అలిగేషన్స్ చేశారు. స్వామివారి సొమ్మును స్వాహా చేస్తే చర్యలు తీసుకోకుండా..ప్రైవేటుగా సెటిల్ చేయడమేంటి..అలా చేయడానికి మీకు ఎవరు అధికారం ఇచ్చారని ప్రశ్నించారు.శ్రీవారి హుండీని దొంగతనం చేసిన రవికుమార్ అనే వ్యక్తిని కోర్టులో నిందితుడిగా ప్రవేశపెట్టకుండానే..లోక్ అదాలత్‌లో రాజీచేయడం, అతడు చోరీ చేస్తుండగా సీసీ పుటేజీకి చిక్కడం వంటి బలమైన ఆధారాలు ఉన్నా చర్యలు తీసుకోకపోవడంపై కూటమి పెద్దలు డౌట్స్ వ్యక్తం చేస్తున్నారు. దాదాపు రూ.వంద కోట్ల వరకు శ్రీవారి హుండీ నుంచి దోచేశారని, 40 కోట్ల రూపాయల విలువైన ఆస్తులను బినామీ పేర్లతో రాయించుకున్నారని..భూమన కరుణాకర్‌రెడ్డి టార్గెట్‌గా అలిగేషన్స్ చేస్తున్నారు కూటమి నేతలుఆ మధ్య టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డి బయటపెట్టిన వీడియోతో తిరుమల వేదికగా రాజకీయం మరోసారి వేడెక్కింది. అయితే తన మీద వచ్చిన ఆరోపణలపై భూమన కరుణాకర్‌రెడ్డి కూడా సీరియస్‌గానే రియాక్ట్ అయ్యారు. తాను టీటీడీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు పరకామణిలో దొంగతనం జరిగినట్లు నిరూపిస్తే తల నరుక్కుంటానని సవాల్ చేశారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే రవికుమార్ శ్రీవారి హుండీ లెక్కింపులో దొంగతనం చేశారని భూమన అంటున్నారు.రవికుమార్ కుటుంబ సభ్యులు పాప పరిహారంగా తమ ఆస్తులను టీటీడీకి రాసిచ్చారని చెప్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే పరకామణి చోరీ జరిగిందని..రవికుమార్ అనే వ్యక్తి వెనుక వైసీపీ నేతల హస్తం ఉందని కూటమి ఆరోపిస్తోంది. ఒక ఉద్యోగి టీటీడీకి రూ.14కోట్లు రాసిచ్చారంటే..శ్రీవారి ఖజానా నుంచి ఎంత కొట్టేశారో అర్థం చేసుకోవచ్చంటున్నారు.పైగా రవికుమార్ నుంచి అప్పుడు టీటీడీలో కీలకంగా ఉన్న నేతలు ఆస్తులు రాయించుకున్నారని కూడా ఆరోపిస్తున్నారు. ఇప్పుడు సీఐడీ విచారణతో ఇది ఎవరికి మెడకు చుట్టుకుంటుందోనన్న టెన్షన్ మొదలైంది. ఇప్పటికే రోజుకో ఇష్యూ ఏపీ పాలిటిక్స్‌ను షేక్ చేస్తోంది. ఇప్పుడు పరకామణి ఎపిసోడ్ ఎటు దారితీయబోతోంతో.. ఎవరెవరు బుక్ అవుతారో వేచి చూడాలి మరి.

# నందినగర్ లో వార్ రూమ్..

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను బిఅరెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఎట్టి పరిస్థితుల్లో జూబ్లీహిల్స్‌లో గెలవాలని బీఅరెస్ వార్ రూమ్ నుంచి నేతలకు, ఇన్చార్జీలకు దిశా నిర్దేశం చేస్తున్నారు. వార్ రూమ్ నుంచి ఎవరెవరు మానిటరింగ్ చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తున్న ఇన్చార్జీలకు ఇచ్చిన టాస్క్ ఏంటి..? జూబ్లీహిల్స్‌లో కారు ప్రచార వ్యూహంపై.. ప్రత్యేక కథనం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపుపై ప్రత్యేక దృష్టి పెట్టింది. నంది నగర్‌లోని కేసీఆర్ నివాసంలో వార్ రూమ్‌ను ఏర్పాటు చేసి ఎన్నికల ప్రచార వ్యూహాలను అక్కడి నుంచే అమలు చేస్తూ ఇన్చార్జిలకు దిశా నిర్దేశం చేస్తున్నారు.

ఒక్కో డివిజన్‌కు ఒక ఇన్చార్జిని ఇప్పటికే నియమించిన పార్టీ.. మరో 55 మంది ఇన్చార్జిలను బూతుల వారిగా నియమించింది.55 మంది ఇన్చార్జిలతో పాటు వివిధ నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు సైతం తరలివచ్చి ఇంటింటి ప్రచారం చేస్తున్నారు.

లోకల్ లీడర్లను కలుపుకొని వెళ్లి ప్రచారంలో పాల్గొనేలా ప్రణాళిక సిద్ధం చేశారు. లోకల్ లీడర్లను కలుపుకొని వెళ్లకపోతే ఓటర్లకు, లీడర్లకు మధ్య గ్యాప్ ఉండే అవకాశం ఉంటుంది కాబట్టి స్థానిక కేడర్‌కే ఫస్ట్ ప్రయారిటీ ఇస్తూ వాళ్లతో ప్రచారం చేసేలా షెడ్యూల్‌ని ఖరారు చేశారు. అన్ని సామాజిక వర్గాల ప్రజలను కలిసేలా ప్లాన్ చేస్తున్నారు. ముఖ్యంగా.. బస్తీలపై ఎక్కువ దృష్టి పెట్టేలా వ్యూహ రచన చేస్తున్నారు.మునుగోడు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఏ విధంగా అయితే ఫార్ములాను అమలు చేసిందో అదే ఫార్ములాను జూబ్లీహిల్స్ ఎన్నికల్లో అమలు చేయాలని డిసైడ్ అయింది గులాబీ అధిష్టానం.

అందులో భాగంగానే నందినగర్‌లో ఏర్పాటు చేసిన వార్ రూమ్‌లో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు పార్టీ సీనియర్ నేతలు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ ,మహమ్మద్ అలీ, పద్మారావు గౌడ్ వార్ రూమ్ ఇన్చార్జీలుగా ఉన్నారు. ఎప్పటికప్పుడు జూబ్లీహిల్స్‌లో ప్రచార సరళిని, జనాల నాడీని విశ్లేషిస్తూ వ్యూహాలను అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా..కార్యాచరణ రూపొందిస్తున్నారు. అందులో భాగంగానే ప్రతి గడపకి కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు సంబంధించిన బాకీ కార్డ్ లను పంపిణీ చేస్తున్నారు బిఆర్ఎస్ నేతలు. గతంలో బీఆర్ఎస్ చేసిన పనులకు.. ఇప్పుడు కాంగ్రెస్ పాలనకు తేడా చూపుతూ ప్రజల మద్దతు కూడగట్టాలని చూస్తోంది.

# సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవు.. సీఐ హెచ్చరిక



**మంచిర్యాల,తెలంగాణ దిశ:**వాహనదారులు సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని పట్టణ సీఐ దేవేందర్ రావుహెచ్చరించారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలో ప్రధాన కూడలిల వద్ద పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలని ఒకవేళ మైనర్లు వాహనాలు నడిపే సమయంలో పోలీస్ సిబ్బందికి చిక్కితే తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ తప్పదని ఆయన సూచించారు. పట్టణంలో ఇష్టానుసారంగా రోడ్లపై పార్కింగ్ చేయడం లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం తమ దృష్టికి వచ్చిందని ఇకనుండి రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేస్తే చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. త్రిబుల్ సవారితో పాటు మొబైల్ ఫోన్లో మాట్లాడుతూ అధిక స్పీడ్ తో కొంతమంది యువకులు ఇష్టానుసారంగా వాహనాలు నడుపుతున్నారని వారికి కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు.

ముఖ్యంగా పాత బస్టాండ్ నుండి స్టేట్ బ్యాంక్ వరకు ఇష్టమైన రీతిలో ఆటోలు మరియు ద్విచక్ర వాహనాలు రోడ్లపై నిలుపుతూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారని ఇకపై అలాంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతిరోజు వాహన
తనిఖీలు నిర్వహిస్తామని వాహనదారులు తప్పనిసరిగా సరైన పత్రాలు చూపించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సుబ్బారావు స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

# పవన్...స్వపక్షంలో విపక్షం



**కాకినాడ,తెలంగాణ దిశ:**పవన్ కల్యాణ్.. హీరోగా..ఓ పొలిటీషియన్‌గా ఈ పేరే ఓ బ్రాండ్. పార్టీ పెట్టి పదేళ్లు పోరాడిన పవన్..అప్పట్లో వైసీపీ ప్రభుత్వ తీరుపై ఓ రేంజ్‌లో మండిపడేవారు. ఎప్పటికప్పుడు సమస్యలను ఎక్స్‌పోజ్ చేస్తూ..ప్రశ్నించే గళంగా ప్రజల మన్ననలను పొందారు పవర్ స్టార్. ఇప్పుడాయన ఫ్యూర్ పొలిటిషయన్. అయినా సరే తానేం మారలేదంటున్నారు పవన్. ఎప్పుడూ ప్రజల పక్షామే.. జనం సమస్యే తన ఎజెండా అన్నట్లుగా కూటమి ప్రభుత్వంలో అపోజిషన్ పాత్ర పోషిస్తున్నారుఏ చిన్న అంశమైన విపక్ష వైసీపీ కంటే పవన్ స్పందిస్తున్నారు. ఉపముఖ్యమంత్రి హోదాలో ఎక్కడికి వెళ్లినా ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న పవన్..వాటి పరిష్కారంపై స్పెషల్ కాన్సంట్రేషన్ పెడుతున్నారు. లేటెస్ట్‌గా కాకినాడ జిల్లాలో సముద్ర కాలుష్యంపై క్షేత్రస్థాయి పర్యటన చేసిన పవన్..పీసీబీ అధికారులతో సమీక్షించి కాలుష్యం నివారణకు పకడ్బందీ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు. ఉప్పాడ మత్స్యకా రుల సమస్యలను పరిష్కరించేందుకు టైమ్ బాండ్ ఫిక్స్ చేసుకున్నా రు. సమస్యలను పరిష్కరించలేని నాడు రాజకీయాల నుంచి తప్పుకుంటానంటూ బోల్డ్ స్టేట్‌మెంట్ ఇచ్చి చర్చకు దారి తీశారు.ఇక మంత్రివర్గ సమావేశంలో లులు గ్రూప్ విషయంలో ఏకంగా ప్రశ్నల వర్షమే కురిపించారు పవన్. లులు గ్రూప్ పెట్టే కండిషన్లతో ఏపీకి వచ్చే పెట్టుబడులు ఎన్ని.? ఇచ్చే ఉపాధి ఎంత అనే అంశాలపై ఆయన అధికారులను ప్రశ్నిలు వేస్తూ ఉక్కిరి బిక్కిరి చేసేశారట. ఎంతో విలువైన భూముల ఇస్తే ఆ పరిశ్రమలు ద్వారా స్థానికులకు వచ్చే లబ్ది ఎంత అనేదానిపై పవన్ వాయిస్ రేజ్ చేశారట. ఇక ఉచిత పథకాలు ఎవరికి.? ఎందుకు? అనే కోణంలో పవన్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి.ఏపీలో యువత ఉచితాలు, సంక్షేమ పథకాలు అడగడం లేదు..25 సంవత్సరాల భవితను కోరుకుంటున్నారని పవన్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. అయితే రాష్ట్ర సర్కారులో కీలక భాగస్వామిగా ఉన్న పవన్..ఉచిత పథకాలు ఎవరూ కోరుకోవడం లేదని చెప్పడం విమర్శలకు దారితీసింది. అయితే తన అభిప్రాయాన్ని ఓపెన్‌గా చెప్పేయడం పవన్ నైజం. అధికారంలోకి వచ్చిన కొత్తలో కాకినాడ రేషన్ బియ్యం ఇష్యూలో సీజ్ ది షిప్ అని అందరి దృష్టిని ఆకర్షించారు.పవన్ వ్యాఖ్యలు కూటమిలో అసంతృప్తి రాగం అన్నట్లుగానే బయటికి కనిపిస్తున్నాయి. కానీ పవన్ కల్యాణ్ రూటెప్పుడు సెపరేటు. ఆయనకు వామపక్ష భావజాలం అంటే ఇష్టం. చేగువేరా సిద్ధాంతాలను తన ప్రసంగాల్లో ప్రస్తావిస్తూ..నిత్యం ప్రశ్నించే గళంగా ఉండేందుకు ఇష్టం పడతారు. ఇప్పుడు అధికారంలో ఉన్నా..కొన్ని విషయాల్లో ప్రజా కోణంలో..ఓపెన్‌గానే తన అభిప్రాయాన్ని చెప్పేస్తున్నారు. సేనాని కామెంట్స్‌ను వైసీపీ అస్త్రంగా మల్చుకునే ప్రయత్నం చేస్తోంది. అధికారంలో ఉండి..పైగా కూటమిలో భాగస్వామిగా కొనసాగుతూ..పవన్ ఫ్యూచర్ బేస్డ్‌గానే వాయిస్ రేజ్ చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. రేపటి రోజున ఏదైనా ఇష్యూపై చర్చ జరిగినప్పుడు తాను అప్పుడే వ్యతిరేకించానని చెప్పుకునేందుకు..పైగా ప్రభుత్వంలో ఉన్నా తాను మౌనంగా లేనని చెప్పేందుకే ఎప్పటికప్పుడు తన ఒపీనియన్ వ్యక్తం చేస్తున్నారట.ప్రభుత్వాన్ని మేలుకొలిపేలా.. పవన్ తన అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారనే చర్చకు జరుగుతోంది. ప్రభుత్వం తరపున బాధ్యతాయుతమైన నాయకుడిగా.. డిప్యూటీ సీఎం హోదాలోనే రెస్పాండ్ అవుతున్నారే తప్ప..కూటమిలో అసంతృప్తి అనో..మరో రకంగానే డైవర్ట్ చేయాల్సిన అవసరం లేదంటున్నాయి జనసేన వర్గాలు. ఏదేమైనా పవన్ ప్రశ్నించే గళంగానే ఉంటుండటం ఆసక్తిరేపుతోంది.

# రెగ్యులర్ ఎపిసోడ్‌లాగా రుషికొండ భవనాలు




**విశాఖపట్టణం,తెలంగాణ దిశ:** ఎన్నికలకు ముందు అదే రచ్చ. ఎన్నికలు అయిపో యి..15 నెలలు అవుతున్నా..ఆ భవనాల చుట్టే ఏపీ పాలిటిక్స్ చక్కర్లు కొడుతున్నాయి.ఆ కట్టడాలు వైసీపీకి చేయాల్సినంత డ్యామేజ్ చేశాయి. కూటమికి కావాల్సినప్లస్ పాయింట్‌గా మారాయి.అయినా ఇప్పటి వరకు రుషికొండ భవనాలు రెగ్యులర్ ఎపిసోడ్‌లాగా ఉండిపోతున్నా యి. ప్రతీ నెల రోజులకోసారి ఏదో విధంగా సాగరతీరంలో వైసీపీ హయాంలో కొండను తవ్వేసి కట్టిన కట్టడాల మీదే డిస్కషన్ నడుస్తోంది.ఇప్పుడు మరోసారిలైమ్ లైట్‌లోకి వచ్చేసింది రుషికొండ ఇష్యూ. విశాఖ సాగర తీరాన వైసీపీ హయాంలో కట్టిన రుషికొండ భవనాల రచ్చ క్లైమాక్స్‌కు చేరేలా కనిపిస్తోంది. సర్కార్ క్యాబినెట్ సబ్‌కమిటీ చర్చలు స్టార్ట్ చేయడంతో.. రుషికొండ నిర్మాణాలను దేనికి యూజ్ చేస్తారనే దానిపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. రుషికొండ భవనాలను ఏపీ సర్కార్ ఏం చేయబోతోంది?ప్రభుత్వమే వాడుకుం టుందా? రిసార్టులు, హోటల్స్ కోసం రెంట్‌కు ఇస్తారా? సబ్ కమిటీ సూచనలు ఎలా ఉండబోతున్నాయి? భవనాలను మెంటల్ హాస్పిటల్ గా మార్చాలని గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు వంటి వాళ్లు ప్రతిపాదించడం హాట్ టాపిక్ అవుతోంది.మంత్రివర్గ ఉపసంఘం భేటీ అయ్యి.. రుషికొండ భవనాలను ఏ విధంగా వినియోగించుకో వాలనే దానిపై చర్చించింది. ఎలాంటి ఉపయోగం లేకుండా ఉన్న రుషికొండ కట్టడాలతో నెలకు రూ.25 లక్షలు విద్యుత్ ఛార్జీలు, మెయింటనెన్స్ ఖర్చులు భరించాల్సి వస్తోందని చెబుతోంది ప్రభుత్వం. గతంలో రూ.7 కోట్లు ఆదాయం వచ్చే చోట ఇప్పుడు ప్రభుత్వం ఎదురు చెల్లించాల్సి వస్తుందని వాపోతున్నారు మంత్రులు. రుషికొండ ప్యాలెస్ వినియోగంపై ప్రజాభిప్రాయాలు కోరుతూ ప్రకటన ఇవ్వాలని, ప్రజల అభిప్రాయం ప్రకారం డెసిషన్ తీసుకోవాలి క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. హోటల్స్ నిర్వహణ, మానసిక వికలాంగుల చికిత్సాలయ ఏర్పాటు చేయాలంటూ వచ్చిన ప్రతిపాదనలు, సలహాలను మంత్రివర్గ ఉపసంఘం పరిశీలిస్తోందట. అయితే ప్రజల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్న తర్వాతే రుషికొండ భవనాలపై ఓ నిర్ణయానికి రావాలని భావిస్తున్నారట.రుషికొండ భవనాలను విషయంలో కూటమి టార్గెట్‌గా వైసీపీ. జగన్ ఫ్యామిలీ సాగర తీరంలో సేద తీరేందుకు..అద్భుతమైన ప్యాలెస్ కట్టారని ముందు నుంచి ఆరోపిస్తూ వస్తోంది కూటమి. అందులో బాత్ టబ్‌లు, లైటింగ్ అరేంజ్‌మెంట్స్..సీ వ్యూ..అంతా జగన్ ఇష్ట ప్రకారం..అతని కుటుంబ సౌఖ్యం కోసం నిర్మించారని విమర్శిస్తున్నారు. ఈ అలిగేషన్స్‌ను తిప్పికొట్టడంతో వైసీపీ ఇప్పటికీ ఫెయిల్ అవుతూ వస్తూనే ఉంది.ఈ క్రమంలో అదే రుషికొండ భవనాలను అస్త్రంగా చేసుకుని జగన్‌ను, వైసీపీని సందర్భం దొరికినప్పుడల్లా ర్యాగింగ్ చేస్తున్నాయి కూటమి పార్టీలు. పైగా మెంటల్ హాస్పిటల్‌గా మారుస్తామన్న ప్రతిపాదనను తెరమీదకు తెచ్చి ఇండైరెక్టుగా జగన్‌ను టార్గెట్ చేస్తోంది. వైసీపీ హయాంలో తుగ్లక్ పాలన జరిగిందని..టీడీపీ, బీజేపీ, జనసేన మొదటి నుంచి విమర్శిస్తూ వస్తున్నాయ్. కానీ ఇది రాజకీయ విమర్శగానే భావించారు జనం. కానీ ఇప్పుడు రుషికొండ భవనాలను మెంటల్ హాస్పిటల్‌గా మారుస్తామన్న టాక్‌తో..మళ్లీ జగన్‌ను ర్యాగింగ్ చేస్తోంది కూటమి. రుషికొండ భవనాలపై ప్రభుత్వం నిర్ణయం ఎలా ఉండబోతుందో..వైసీపీ రియాక్షన్ ఏంటో చూడాలి మరి.

# దేవినాని అవినాష్ కు కలిసి రాని కాలమేనా..?



**విజయవాడ,తెలంగాణ దిశ:** వైసీపీకి చెందిన యువనేత దేవినేని అవినాష్ ఈసారి నియోజకవర్గం మార్చబోతున్నారు. దేవినేని నెహ్రూ కుమారుడిగా రాజకీయాల్లోకి వచ్చిన దేవినేని అవినాష్ ఇప్పటి వరకూ చట్టసభల్లో అడుగు పెట్టలేదు. ఒకప్పుడు విజయవాడ రాజకీయాలను ఒక ఊపు ఊపిన దేవినేని కుటుంబం ఇప్పుడు గెలుపు కోసం పరితపించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దేవినేని నెహ్రూ విషయంలో అలా జరగలేదు. ఆయన ఎమ్మెల్యేగా, మంత్రిగా అనేక పదవులు అనుభవించారు. దమ్మున్న నేతగా జనంలో ముద్ర పడ్డారు. కానీ ఆయన తనయుడు దేవినేని అవినాష్ కు మాత్రం రాజకీయాలు కలిసి రావడం లేదనే అనిపిస్తుంది. ఆయన గత కొన్ని ఎన్నికల నుంచి పోటీ చేయడం ఓటమి పాలు కావడం సాధారణంగా మారింది. దేవినేని నెహ్రూ జీవించి ఉన్న సమయంలోనే 2014లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విజయవాడ పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2016 లో తన తండ్రి నెహ్రూతో కలసి దేవినేని అవినాష్ టీడీపీలో చేరారు. నాడు టిక్కెట్ దక్కకపోయినా రాష్ట్ర టీడీపీ యువత అధ్యక్షుడిగా చంద్రబాబు నాయుడు నియమించారు. 2019 ఎన్నికల్లో గుడివాడ టిక్కెట్ దక్కింది. టీడీపీ నుంచి పోటీ చేసిన దేవినేని అవినాష్ నాటి ఎన్నికల్లో కొడాలి నాని చేతిలో ఓటమి పాలయ్యారు. తర్వాత ఆయన అదే ఏడాది వైసీపీలో చేరారు. దేవినేని అవినాష్ ను విజయవాడ తూర్పు నియోజకవర్గం ఇన్ ఛార్జిగా వైసీపీ అధినేత జగన్ నియమించారు. ఆరకంగా టిక్కెట్ దక్కుతుందని ఆయన భావించారు.పెనమలూరు నుంచి... 2024 ఎన్నికల్లో విజయ వాడ తూర్పు నియోజకవర్గ అభ్యర్థిగా దేవినేని అవినాష్ పేరును ప్రకటిం చారు.కానీ ఆ ఎన్నికల్లో దేవినేని అవినాష్ తో పాటు వైసీపీ కూడా అధికారం కోల్పోయింది. దీంతో పాటు అనేక కేసులు దేవినేని అవినాష్ పై నమోదయ్యాయి. అదే సమయంలో తూర్పు నియోజక వర్గం కంటే తనకు పెనమలూరు నియోజకవర్గం బెటర్ అని పార్టీ అధినేత జగన్ కు చెప్పినట్లు తెలిసింది. పెనమలూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసేలా ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నారు. తన తండ్రి దేవినేని నెహ్రూ గతంలో కంకిపాడు నియోజకవర్గం నుంచి పోటీ చేయడంతో అక్కడ తనకు బలమైన ఓటు బ్యాంకు ఉందనినమ్ముతున్నారు. మరి జగన్ పెనమలూరు విషయంలో దేవినేని అవినాష్ కోరికను తీరుస్తారా? లేదా? అన్నది చూడాలి.

# పరకాల లక్ష్యం ఏమిటీ?



విజయవాడ, : ఒకప్పుడు చంద్రబాబుకు అత్యంత నమ్మకమైన మిత్రుడిగా ఉన్న పరకాల ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం కలిగిస్తున్నాయి. 2014 లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత పరకాల ప్రభాకర్ చంద్రబాబు ప్రభుత్వంలో కీలకంగానే ఉన్నారు. సలహాదారుగా పనిచేశారు. తర్వాత ఆయన ఇక రాజకీయాలకు దూరమయ్యారు. కేవలం అప్పడప్పుడు విశ్లేషణలు మాత్రమే చేస్తున్నారు. పరకాల ప్రభాకర్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భర్త. హైదరాబాద్ లో ఉన్న పరకాల ప్రభాకర్ ఒక యూట్యూబ్ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు చేశారు. అదీ గత ఎన్నికల్లో జరిగిన లోటుపాట్లను ఆయన ఎత్తి చూపారు. 2024 లో జరిగిన ఎన్నికల్లో దేశంలో ఐదు కోట్ల ఓట్లు అదనంగా లెక్కింపులో రావడం జరిగిందన్నారు. దేశ వ్యాప్తంగా 174 నియోజకవర్గాల్లో ఓట్ల శాతం పోల్ అయిన దానికంటే పెరిగితే మిగిలిన చోట్ల ఓట్ల శాతం తగ్గిందంటూ పరకాల అన్నారు. గత ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా పోలయిన ఓట్ల కటే ఐదు కోట్ల ఓట్లు లెక్కింపులో అదనంగా వచ్చాయని ఆయన చెప్పడం మాట అటుంచితే ఆయన ఆంధ్రప్రదేశ్ రాజకీయాల విషయాలను కూడా ప్రస్తావించారు. 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో 49 లక్షల ఓట్లు అదనంగా కౌంటింగ్ లోకి రావడాన్ని పరకాల ప్రభాకర్ చెప్పడం ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. అందుకే గెలిచే వాళ్లు ఓడిపోయారు.. ఓడిపోయే వాళ్లు గెలిచారంటూ కామెంట్స్ చేశారు.గత ఎన్నికల్లో వైసీపీకి 40 శాతం ఓట్లు వచ్చాయి. కూటమిలో ఉన్న టీడీపీ, బీజేపీ, జనసేనలకు అధికారం దక్కింది. ఈవీఎంలో జరిగిన లోపాల వల్లనే తమకు అన్యాయం జరిగిందంటూ ఎన్నికల ఫలితాల తర్వాత వైసీపీ పదే పదే ఆరోపణలు చేస్తుంది. ఒంగోలులో పోటీ చేసిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డి సయితం న్యాయస్థానాన్ని ఆశ్రయించి తిరిగి లెక్కించాలని కోరారు. వైసీపీ నేతలకు కేవలం పదకొండు సీట్లకు మాత్రమే పరిమితం కావడంతో వారు విమర్శలకు దిగారు. ఇప్పుడు చంద్రబాబుకు ఒకనాడు సన్నిహితంగా ఉన్న పరకాల ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలతో మరోసారి ఈ విషయం టాపిక్ గా మారింది. పరకాల ప్రభాకర్ వద్ద ఏ ఆధారాలున్నాయన్నది మాత్రం ఆయన స్పష్టంగా చెప్పకపోవడం విశేషం. ఫలితాలు తారుమారు కావడానికి అధిక ఓట్లు పోలవ్వడమే కారణమని పరకాల వ్యాఖ్యలలో నిజమెంత అన్నది తేలాల్సి ఉంది.

# వైసీపీకి ఏమైంది?




**విజయవాడ,తెలంగాణ దిశ:**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో అసలు ఏం జరుగుతోంది? ఆ పార్టీ గత వైభవం దిశగా అడుగులు వేసే పరిస్థితి ఉందా? 2029 ఎన్నికల్లో సత్తా చాటే పరిస్థితి ఉందా? అసలు ఆ పార్టీలో ఏం జరుగుతోంది? ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. 2014 ఎన్నికల్లో ఆ పార్టీ ప్రతిపక్షానికి పరిమితం అయింది. కానీ అనతి కాలంలోనే అధికార టిడిపికి చుక్కలు చూపించింది. కానీ ఇప్పుడు ఎందుకు ఆ పరిస్థితి లేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విఫలమైందా? లేకుంటే టీడీపీ కూటమి ప్రభుత్వం గుణపాఠం నేర్చుకుందా? దీనిపై బలమైన చర్చ నడుస్తోంది. అయితే అప్పటికి ఇప్పటికీ కేంద్రం వైఖరి మారింది. అదే తెలుగుదేశం కూటమికి ప్లస్సు అయ్యింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మైనస్ గా పరిణమించింది.2014లో ఎన్డీఏలో కీలక భాగస్వామిగా ఉంది తెలుగుదేశం పార్టీ. అంతకుముందు బిజెపి వాజ్పేయి నేతృత్వంలో ఉండేది. ఆ తరువాత స్థానం లాల్ కృష్ణ అద్వానీ అలియాస్ ఎల్కే అద్వానీ ఉండేది. అప్పటికే చంద్రబాబు చతురత పనిచేసేది. మిగతా నేతలతో పోల్చుకుంటే చంద్రబాబు సీనియర్ కూడా. వయసు రీత్యా అటల్ బిహారీ వాజ్పేయి సీనియర్ కానీ.. క్షేత్రస్థాయిలోకి వచ్చేసరికి చంద్రబాబు అప్పటికే తనకు తాను నిరూపించుకున్నారు. ముఖ్యంగా నందమూరి తారక రామారావును అధికారానికి దూరం చేసి తాను సొంతం చేసుకున్నారు. అంతటి ప్రతికూల పరిస్థితుల్లో సైతం 1999 ఎన్నికల్లో ఉమ్మడి ఏపీలో గెలిచారు. అందుకే చంద్రబాబుకు వాజ్పేయి తో పాటు ఎల్కే అద్వానీ ఎంతో ప్రాధాన్యం ఇచ్చారు. కానీ 2014లో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ మరోసారి ఎన్డీఏకు దగ్గరయింది కానీ.. మునుపటి బిజెపి పెద్దల మాదిరిగా చంద్రబాబును నమ్మే స్థితి లేదు. దాని పర్యవసానం అనుభవించారు చంద్రబాబు. దాని నుంచి గుణపాఠాలు నేర్చుకుని 2024 ఎన్నికల్లో సర్వశక్తులు ఒడ్డి బిజెపిని తన ఆధీనంలోకి తెచ్చుకున్నారు చంద్రబాబు. అలా మూడు పార్టీల కలయికతో అద్భుత విజయం సొంతం చేసుకున్నారు.అయితే గత పరిస్థితుల దృష్ట్యా పవన్ కళ్యాణ్ బలమైన మద్దతుదారుడుగా మార్చుకున్నారు చంద్రబాబు. తద్వారా భారతీయ జనతా పార్టీని సైతం తన ఆధీనంలోకి తెచ్చుకున్నారు. ఎందుకంటే ఒక జాతీయ పార్టీగా మూడుసార్లు అధికారంలోకి వచ్చిన పార్టీకి ప్రజా వ్యతిరేకత అనేది సర్వసాధారణం. అదే సమయంలో మిత్రుల ద్వారా బలపడాలన్నది బిజెపి వ్యూహం. ఆ పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో పరిమితంగా ఉంది మిత్రపక్షాల పాత్ర. అదే సమయంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా పక్షం పెద్ద ప్రాంతీయ పార్టీలతో బలంగా ఉంది. అదే ఎన్డీఏ విషయంలో బిజెపి తర్వాత పెద్ద పార్టీగా టిడిపి ఉంది. అటు తరువాత నితీష్ నేతృత్వంలోని జెడియు, అకాలి దళ్, ఆపై దేవే గౌడ జెడిఎస్ ఉంది. అయితే ఉన్నంతలో తెలుగుదేశం పార్టీ సీనియర్. ఆపై చంద్రబాబు జాతీయస్థాయిలో మంచి నాయకుడు. అందుకే ప్రస్తుత పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీకి భారతీయ జనతా పార్టీ అధిక ప్రాధాన్యం ఇస్తూ వస్తోంది.అయితే బిజెపికి సిద్ధాంతపరంగా వ్యతిరేక పార్టీ వైయస్సార్ కాంగ్రెస్. ఆ పార్టీ పరోక్ష మద్దతు కే తప్ప.. ప్రత్యక్షంగా ఇచ్చే మద్దతుకు ప్రజలు హర్షించరు. ఆ విషయం బిజెపికి తెలుసు. అందుకే ఆ పార్టీని దూరంగా పెడుతోంది కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి. కానీ జగన్మోహన్ రెడ్డి తన వ్యక్తిగత అవసరాల దృష్ట్యా భారతీయ జనతా పార్టీతో మమేకం అయ్యేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అది పొలిటికల్ గా చాలా డ్యామేజ్ చేస్తోంది. 2014లో బలమైన ప్రతిపక్షంగా వైయస్సార్ కాంగ్రెస్ ఉంది. 2019లో ఏకపక్షంగా అధికారాన్ని సొంతం చేసుకుంది. 2024లో డిజాస్టర్ ఫలితాలను చవిచూసింది. అయినా సరే ఆ పార్టీ ఎందుకో ఇంకా బీజేపీ అంటూ జపం చేస్తోంది. అది ఎంత మాత్రం నష్టం తప్ప లాభం లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## గాలికుంటు టీకా కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**జయశంకర్ భూపాలపలి,తెలంగాణ దిశ:**జిల్లాలో పశువుల గాలికుంటు వ్యాధి నివారణార్థం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఉచిత టీకా కార్యక్రమాన్ని ఈ రోజు మొరంచపల్లి గ్రామంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయ ణరావు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భ ంగా మాట్లాడిన వారు పశువుల ఆరోగ్యం రైతు కుటుంబాల ఆర్థిక స్థిరత్వానికి ముడిపడి ఉందని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఆవులు, గేదెలు, దూడలు, ఎడ్లకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా వేయబడతాయని, ఈ కార్యక్రమం నవంబర్ 14 వరకు కొనసాగుతుందని తెలిపారు.జిల్లాలోని పాడి రైతులు, రైతు సోదరులు తమ పశువులకు తప్పక టీకాలు వేయించుకోవాలని ఆయన కోరారు.

## ఐటీడీఏ కార్మికుల ఆందోళన

**అదిలాబాద్,తెలంగాణ దిశ::** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఐటిడిఏ కార్యాలయం ముందు గత కొద్దిరోజులుగా ఆశ్రమ పాఠశాలలో పనిచేసే డైలీ వేజ్ వర్కర్స్ ధర్నా చేస్తున్నారు. వారంతా ఇప్పుడు నిరవధిక సమ్మె చేపట్టారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో పనిచేసే రోజువారీ కార్మికులు, కాంట్రాక్ట్ వర్కర్స్ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చస్తున్నారు. నిరవధిక సమ్మె చేపట్టి ఆందోళన కొనసాగిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఐటిడిఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీ వేజ్, కాంట్రాక్ట్ వర్కర్స్ సిబ్బంది తాము గత కొన్నేళ్లుగా పనిచేస్తున్నప్పటికీనీ చాలి చాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమకు ఉద్యోగ భద్రత కూడా లేదంటూ నాలుగు నెలలకోసారి ఇచ్చే వేతనాలు కూడా సరిపోవడం లేదంటూ అవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం 64 జీవోను విడుదల చేసిందని, ఆ జీవోను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు. దినసరి ఉద్యోగుల ఐకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు, ఐటీడీఏ డైలీ వైస్ వర్కర్స్ మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు కొడప మధునమ్మ, ఐటిడిఏ డైలీ వైస్ వర్కర్స్ రాష్ట్ర అధ్యక్షులు టేకం ప్రభాకర్, మరియు ఆదిలాబాద్ అమిజ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ లు ఏబీపీ దేంతో తమ ఆవేదనవెలిబుచ్చారు. గత 43రోజులుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా సమ్మె కొనసాగుతోందని, ఉట్నూర్ ఐటిడిఏ కార్యాలయం ముందు 3 రోజులుగా 72గంటల నిరవధిక సమ్మె చేయడం జరుగుతుందని, ప్రభుత్వం గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న తమని గుర్తించాలని తమ విద్యార్థులకు సేవలు అందించే విధంగా తమకు ఉద్యోగ భద్రత తో పాటు కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఐటిడిఏ కార్యాలయం ముందు రాత్రి పగలు ఇక్కడే ఉంటూ రాత్రుల్లోనూ ధర్నా నిర్వహించడం జరిగిందని, అయినా ఏమాత్రం తనని ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే తమను పట్టించుకోవాలని.. ఆదుకోకపోతే తాము ఎలా బతకాలని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి తమకి ఉద్యోగ భద్రత కల్పిస్తూ కనీస వేతనం పెంచి తమని ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకొంటున్నారు. లేనిపక్షంలో ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేసి గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం అదే విధంగా మంత్రుల ఇళ్లు, ఎమ్మెల్యేల ఇళ్లు ముట్టడిస్తామని హెచ్చరించారు.

# మల్లోజుల ఆయుధం ఎందుకు వదిలారు



ముంబై, : మావోయిస్టు విప్లవోద్యమ చరిత్రలో దాదాపుగా ఒక శకం ముగిసినట్టే. మావోయిస్టు దళంలో కీలక నాయకుడిగా పని చేసిన మల్లోజుల వేణుగోపాల్ రావు ఆయుధాన్ని పక్కన పెట్టారు. ఇన్ని రోజులపాటు అడవిలో అన్నగా వెలుగొంది న అతడు ఇకపై జనజీవన స్రవంతిలో కనిపించబోతున్నాడు. దశాబ్దాలుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,మహారాష్ట్ర, చత్తీస్ గఢ్, బీహార్ రాష్ట్రాలలోని అటవీ ప్రాంతాలలో తలదాచుకుని.. సమాంతర ప్రభుత్వాలు నిర్వహించిన అతడు.. ఇకపై సెలవంటూ ఆయుధాన్ని వదిలిపెట్టాడు. ఉద్యమం ఎక్కడుందో.. అక్కడే నీ కూడు ఉందని నినాదాలు చేసిన అతడు.. ఇప్పుడు జనజీవన స్రవంతిలో కలిసిపోయాడు. మల్లోజుల వేణుగోపాలరావు దాదాపు 40 సంవత్సరాలపాటు పోరాటం చేశాడు. దట్టమైన అడవులను కేంద్రంగా చేసుకొని ఉద్యమాలు చేశాడు. ఎన్నో హింసాత్మక ఘటనలలో పాలుపంచుకున్నాడు. సాధారణ మావోయిస్టుగా దళంలోకి ప్రవేశించిన అతడు దినదిన ప్రవర్తమానంగా ఎదిగాడు. ఏకంగా కేంద్ర కమిటీ ని శాసించే స్థాయికి ఎదిగాడు. 1981లో అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన అతడు ఏటూరు నాగారం దళసభ్యుడిగా ఆయుధాన్ని చేత పట్టుకున్నాడు. పార్టీలో అంతకంతకు విరిగిపోయాడు. 1983లో డికేస్ జడ్పీ సభ్యుడిగా.. 1995లో కేంద్ర కమిటీ సభ్యుడిగా.. 2005లో పొలిటి బ్యూరో సభ్యుడిగా ఎన్నికయ్యాడు. గడచిన నాలుగు దశాబ్దల కాలంలో ఎన్నో హింసాత్మక ఘటనలలో పాలుపంచుకున్నాడు.. రాష్ట్ర పోలీసులకు, కేంద్ర దళాలకు కొరకరాని కొయ్యగా మారిపోయాడు. ఇటీవల కేంద్రం ఆపరేషన్ కగార్ చేపట్టింది. ఇందులో భాగంగా ఎంతోమంది మావోయిస్టులను అంతం చేసింది. దట్టమైన అడవులలో మావోయిస్టుల ఆనవాళ్లు లేకుండా చేస్తోంది. మావోయిస్టులకు పట్టు ఉన్న ప్రాంతాలలో కేంద్ర బలగాలు విస్తృతంగా దాడులు చేస్తున్న నేపథ్యంలో వారికి ఆవాసం అనేది లేకుండా పోయింది. దీంతో మావోయిస్టులు తుపాకులను పక్కన పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. అందువల్ల ఇటీవల హిడ్మా పేరుతో ఒక లేఖ విడుదలైంది. తుపాకులను వదిలిపెడతామని ఆ లేఖలో హిడ్మా పేర్కొన్నాడు. దీనిపై మావోయిస్టులలో భిన్న స్వరాలు వినిపించాయి. మావోయిస్టు సానుభూతిపరులు కూడా హిడ్మా లేఖను తప్పు పట్టారు. దీంతో మావోయిస్టులు తుపాకులను పక్కన పెట్టడం సాధ్యం కాదని అర్థమయిపోయింది. ఈ నేపథ్యంలోనే వేణుగోపాల్ రావు 60 మంది దళసభ్యులతో లొంగిపోతున్నట్టు మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. . మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో వేణుగోపాలరావు తన 60 మంది దళ సభ్యులతో కలిసి లొంగి పోయారు. జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నట్టు ప్రకటించారు. దీంతో మావోయిస్టు ఉద్యమానికి ఎదురు దెబ్బ తగిలినట్టు అయింది. ఈ క్రమంలోనే మావోయిస్టులు ఇకపై జనజీవన స్రవంతిలో కలుస్తారని తెలుస్తోంది. కేంద్రం కూడా మావోయిస్టులతో శాంతి చర్చల ప్రసక్తి లేదని స్పష్టం చేసింది. అటు కేంద్ర బలగాలు ముప్పేట దాడి చేస్తున్న నేపథ్యంలో ఊపిరి ఆడని పరిస్థితి మావోయిస్టులకు ఏర్పడింది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో మావోయిస్టులు తుపాకులను పక్కన పెడుతున్నారు. వేణుగోపాలరావు జనజీవన స్రవంతిలో కలిసిన తర్వాత.. ప్రజా సమస్యల పరిష్కారానికి వేరే విధమైన ఉద్యమాలను చేపడతామని పేర్కొన్నారు. కాకపోతే అది శాంతియుత విధానంలో ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# అధిష్టానాన్ని లైట్ తీసుకుంటున్న నేతలు!



**హైదరాబాద్,తెలంగాణ దిశ:**తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి పదేళ్ల తర్వాత వచ్చింది. అయితే అధికారాన్ని నిలబెట్టుకోవాల్సిన నేతలు వీధిన పడుతున్నారు. చిల్లర గొడవలకు దిగుతున్నారు. అయితే పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ ను అధినాయకత్వం నియమించినప్పటికీ నేతల్లో మాత్రం మార్పు కనిపించడం లేదని పిస్తుంది. గతంలో ఉన్న ఇన్ ఛార్జిగా ఉన్న దీపాదాస్ మున్షీని తొలగిం చిన పార్టీ నాయకత్వం గాంధీ కుటుంబానికి అత్యంత సన్నిహితంగా ఉండే మీనాక్షి నటరాజన్ ను ఇన్ ఛార్జిగా నియమించింది. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన మంత్రులే గొడవ పడుతుండటం కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను అయోమయానికి గురి చేసింది .. దీంతో మీనాక్షి నటరాజన్ కు కూడా నేతలు వెరవకుండా తమకు తోచినట్లే వ్యవహరిస్తున్నారంటున్నారు. నేతల్లో సఖ్యత కొరవడింది. ప్రభుత్వంలో మంత్రుల మధ్య కూడా సమన్వయం కనిపించడం లేదు. చిన్న చిన్న వాటికి వారు గొడవలకు దిగుతున్నారు. మీడియాకు ఎక్కుతున్నారు. మంత్రుల తీరుపై పార్టీ నాయకత్వం ఆగ్రహంగా ఉందని అంటున్నా మీనాక్షి నటరాజన్ మాత్రం ఎలాంటి నష్టనివారణ చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు వినపిస్తున్నాయి. ఒకవైపు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో పాటు త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా జరిగే అవకాశముండటంతో వరసగా మంత్రులు గొడవలకు దిగడం పార్టీ శ్రేణులకు మింగుడు పడటం లేదు... మీనాక్షి నటరాజన్ రాహుల్ కోటరీలో కీలకమైన నేత కావడంతో ఆమె పార్టీని సెట్ చేశారని అనుకున్నారు. ఆమె సాదాసీదాగానే ఉంటున్నారు. జీవనశైలి ఇక్కడ ముఖ్యం కాదు. పార్టీని గాడిలో పెట్టడం ముఖ్యమన్నది మీనాక్షి నటరాజన్ మర్చిపోతు న్నారన్నకామెంట్స్ వినపడుతున్నాయి. మీనాక్షి నటరాజన్ మధ్యప్రదేశ్ లో బయోకెమిస్ట్రీ లో పీజీ చేశారు. ఇండోర్ లో చదువుకుంటూనే రాజకీయాల పట్ల ఆకర్షితులయ్యారు. కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాహుల్ గాంధీ సింప్లిసిటీని చూసి ఆమె కూడా అదే పార్టీని ఎంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ విద్యార్థి అనుబంధ విభాగమైన ఎన్.ఎస్.యూ.ఐ లో పనిచేశారు. తర్వాత 2008లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. 2009 ఎన్నికల్లో మందసౌర్ నుంచి పోటీ చేసి మీనాక్షి నటరాజన్ విజయం సాధించారు. గతంలో 2024, 2019 ఎన్నికల్లో ఓటమి పాలయి 2024 లో విజయం సాధించి ఎంపీగా ఎన్నికయ్యారు. రాహుల్ టీం లో ఒక సభ్యురాలిగా చేరారు. రాహుల్ గాంధీకి నమ్మకమైన నేతగా పేరుపొందారు. అయినా సరే నేతలు మాత్రం ఎటువంటి జంకు లేకుండా పార్టీ పరువును వీధికెక్కిస్తున్నారు.

మంత్రులే కాదు ఎమ్మెల్యేలు కూడా వివాదాస్పద వ్యాఖ్యలు చేసి పార్టీని ఇరకాటంలోకి నెడుతున్నారు. మీనాక్షి నటరాజన్ నేరుగా ఇక్కడి విషయాలను రాహుల్ గాంధీకి చేరవేసే చొరవ ఉన్నప్పటికీ ఆమె ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రోజుకో రగడ పార్టీని ప్రజల్లో నవ్వుల పాలు చేస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేళ్ల పాటు అధికారంలో కాంగ్రెస్ ఉంటుందని చెబుతున్నప్పటికీ పార్టీ నేతలు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు.

కోమటిరెడ్డి సైతం: కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. ఎక్సైజ్ పాలసీని సమీక్షించాలని కోమటిరెడ్డి కోరారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుకునేలా లిక్కర్ సిండికేట్లు వ్యవహరిస్తున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం వేళ మద్యం దుకాణాలు తెరిచి ఉండటంతో పగలు, రాత్రనక మద్యం తాగుతూ ఆర్థికంగా కుటుంబాలు నలిగిపోతున్నాయని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. అందుకే సాయంత్రం వేళల్లో మాత్రమే మద్యం షాపులు తెరిచేలా ప్రభుత్వం ఎక్సైజ్ పాలసీని మార్చాలన్నారు. మునుగోడు నియోజకవర్గంలో మాత్రం తాను ఊరిలో వైన్ షాపునకు అనుమతిచ్చే ప్రసక్తి లేదని తెలిపారు. ఈ విషయమై తాను ప్రభుత్వంతో మాట్లాడతానన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మద్యం విషయంలో తాను రాజీపడబోనని చెప్పారు.

# పాకిస్తాన్ కు ఓ వైపు.. అమెరికా..మరో వైపు చైనా

హైదరాబాద్, : యుద్ధం జరిగిన ప్రతీసారి భారత్ చేతిలో చావుదెబ్బతింటోంది మన దాయాది దేశం. యుద్ధంలోనే కాదు క్రికెట్‌లోనూ అదే పరిస్థితి. వాపును చూపుకుని బలుపుగా భావిస్తూ భారత్‌తో కయ్యానికి కాలుదువ్వుతుంది.. దెబ్బ కొట్టగానే కాళ్ల బేరానికి వస్తోంది. ఇటీవల ఆపరేషన్ సిందూర్ దెబ్బకు ఎయిర్ బేస్‌లకు ప్యాచ్ వర్క్ చేసుకుంటున్న పాకిస్తాన్‌కు ట్రంప్ అండగా నిలిచారు. మొన్నటి వరకు చైనా అండ చూసుకుని ఎగిరెగిరి పడిన పాకిస్తాన్.. ఇప్పుడు అమెరికా అండతో భారత్‌పై రివేంజ్ తీసుకోవాలని భావిస్తోంది. పాకిస్తాన్ ఇప్పటివరకు చైనా మద్దతుతో నిలబడింది. అయితే 2025లో, పాక్ కొత్త వ్యూహంగా అమెరికా చేతితో డీల్ చేసేందుకు యత్నిస్తున్నట్టు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. దీన్ని సుదీర్ఘ కాలంగా మాదిరిగా భావించి, అమెరికా కూడా పాకిస్థాన్ వ్యూహాల్లో మరింత పలకరించటం కనిపిస్తోంది. అయితే, అమెరికా అధ్యక్షుడైన ట్రంప్ మామూలోడు కాదని, అవసరమైతే కఠిన నిర్ణయాలు తీసుకునే వ్యక్తి కాబట్టి, పాక్ మరోసారి తప్పుకోకపోతుందని భావిస్తున్నారు. పాక్ చైనాతో కూడిన ఒప్పందాలు, ఆర్థిక సహకారాలు పెద్ద మొత్తంలో ఉన్నా, పాకిస్తాన్ అంతర్గతంగా సవాళ్లు ఎదుర్కొంటుంది. పెరిగిన అప్పులు, రాజకీయ అస్థిరతలు తలనొప్పులుగా మారాయి. అందువల్ల, పాక్ అల్టర్నేటివ్ మద్దతుల కోసం అమెరికాను కోరుతోంది. అయితే, అమెరికా?పాక్ డీల్ లో అమెరికా దృష్టి మరింత కఠినపడి, పాక్ ప్రవర్తనపై కట్టుదిట్టం పెరిగే అవకాశాలు ఉన్నాయి, అంటే పాక్ ఈసారి మరల పొరపాటు చేయటం దీర్ఘకాలంలో దుష్పరిణామాలు కలుగజేయవచ్చు. పాకిస్తాన్ వ్యూహాలు భారత భద్రతా విశ్లేషకులకు పెద్ద సవాలు. ప్రస్తుతం, పాక్?చైనా సంబంధాల మధ్య తాత్కాలిక మార్పులు వస్తున్నప్పటికీ, ఇండియా కీలక కారణంగా మిగిలి ఉంటుందని అంచనా. భారతం తన భద్రతా పథకాలను మరింత గట్టి చేస్తూ, అంతర్జాతీయ మైదానంలో కొత్త చట్టాలు, దృఢత చూపించాల్సి ఉంటుంది. ట్రంప్ మాదిరి కట్టుదిట్ట నేత నేతృత్వం కారణంగా, అమెరికా?భారత్?ఇతర మైత్రి సంబంధాలు పాకిస్తాన్ వ్యూహాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి కీలకం అవుతాయి. పాక్?భారత్ మధ్య భవిష్యత్ గణనీయమైన మార్పులు చూస్తామని సూచిస్తున్నారు. పాక్ ఇప్పుడు అమెరికా చేతితో ప్రయోగాలు చేస్తుండగా, భారత్ దీన్ని గమనించి సహజ ప్రతిస్పందన చర్యలను పలు మెలకువలతో చేర్పించాల్సి వస్తుంది.

# ఫిబ్రవరి 23 నుంచి ఇంటర్ ఎగ్జామ్స్




**హైదరాబాద,తెలంగాణ దిశ:**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈసారి కాస్త ముందుగానే ప్రారంభంకానున్నాయి. ఇప్పటికే ఏపీలో ఇంటర్ పరీక్షలు వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి ప్రారంభంకాను న్నట్లు ప్రకటన వెలువడింది. ఇందుక సంబంధించిన టైం టేబుల్ కూడా అక్కడి ఇంటర్ బోర్డు తాజాగా విడుదల చేసింది. ఇక ఇదే పంథాలో తెలంగాణ ఇంటరో బోర్డు కూడా అడుగులు వేస్తుంది. తెలంగాణలో కూడా ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షలు వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలాఖరు నుంచే ప్రారంభించనున్నట్లు తాజాగా ప్రకటించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం కోసం నివేదికను పంపింది. ప్రభుత్వం ఆమోదం తెలియజేస్తే 2026 ఫిబ్రవరి 23 లేదా 25 నుంచి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు మొదలవనున్నా యి. ఈ మేరకు రెండు రకాల టైం టేబుళ్లను సర్కారుకు పంపారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సీఎం రేవంత్‌రెడ్డి కొనసాగుతున్నందు న ఆయన ఆమోదం తర్వాతనే ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించనున్నారు. మరోవైపు పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి ప్రారంభమై.. మార్చి 24వ తేదీతో ముగియనున్నాయి. సరిగ్గా ఇదే తేదీల్లో తెలంగాణలోనూ ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. లేదంటే ఒక రోజు అటుఇటుగా మొదలవుతాయి. అయితే ఏపీ కంటే ముందుగానే ఇంటర్ పబ్లిక్ పరీక్షలు తెలంగాణలో పూర్తయ్యే అవకాశం ఉంది. గతంలో అంటే కరోనాకు ముందు ఫిబ్రవరి నెలాఖరులోనే పరీక్షలు మొదలయ్యేవి. కరోనా మహమ్మారి ప్రభావంతో ఇది కాస్తా మార్చికి మారింది. అప్పటి నుంచి మార్చిలోనే ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయి. అయితే ఫిబ్రవరిలోనే ఇంటర్ పరీక్షలు జరిగితే జేఈఈ మెయిన్, ఈఏపీసెట్, నీట్‌కు సన్నద్ధమయ్యే వారికి కాస్త వెసులుబాటు లభిస్తుంది. గత ఏడాది మార్చి 5న ఇంటర్ పరీక్షలు మొదలయ్యాయి. మరోవైపు జేఈఈ మెయిన్ రెండో సెషన్ పరీక్షలు ఏప్రిల్ 2 నుంచి ప్రారంభమయ్యాయి. దాంతో ఇంటర్ పరీక్షలు రాసిన వారికి కేవలం 12 రోజులు మాత్రమే సన్నద్ధతకు లభించాయి. దీంతో విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురయ్యారు. గతేడాది రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పబ్లిక్ పరీక్షలకు దాదాపు 9 లక్షల మందికిపైగా విద్యార్థులు హాజరయ్యారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలోనే పరీక్షలు మొదలైతే విద్యార్థులకు ఇతర నీట్, జేఈఈ వంటి పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు సమయం లభిస్తుంది. ఇదిలా ఉంటే మరోవైపు ఇంటర్ పరీక్షల ఫీజు పెంచాలని ఇంటర్ బోర్డు భావిస్తుంది. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు కూడా పంపింది. ప్రాక్టికల్స్ లేని కోర్సులకు రూ.520, ప్రాక్టికల్స్ ఉండే పరీక్షలకు ఎంపీసీ, బైపీసీ, జువాలజీ గ్రూపులతోపాటు ఒకేషనల్ కోర్సులకు మొత్తం రూ.750 వరకు పరీక్ష ఫీజు కింద చెల్లిస్తున్నారు. ఇంటర్ బోర్డు ప్రతిపాదనలను రేవంత్ సర్కార్ ఆమోదిస్తే ప్రాక్టికల్స్ లేని కోర్సులకు రూ.600, ప్రాక్టికల్స్ ఉన్న పరీక్షలకు రూ.875 వరకు ఫీజు పెరిగే అవకాశం ఉంది.

# షట్‌డౌన్ సమయంలో ఉద్యోగులను తొలగించొద్దు

## ట్రంప్ ప్రభుత్వాన్ని ఆదేశించిన ఫెడరల్ జడ్జి




శాన్ ఫ్రాన్సిస్కో : ప్రభుత్వ షట్‌డౌన్ కొనసాగు తున్న సమయంలో ఉద్యోగులను తొలగించేందుకు అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలను ఫెడరల్ జడ్జి అడ్డుకున్నారు. షట్‌డౌన్ కొనసాగినంత కాలం ఉద్యోగులను తొలగించవద్దని ప్రభుత్వాన్ని ఆదేశించారు. నాలుగువేల మంది ప్రభుత్వోద్యోగులను తొలగించేందుకు ప్రభుత్వం ఐదు రోజుల క్రితం నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఆదేశాలను నిలిపివేస్తూ న్యాయమూర్తి బుధవారం తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేశారు. వీటి ప్రకారం ఉద్యోగుల తొలగింపుపై ప్రభు త్వం ఎలాంటి చర్యలు తీసుకోకూడదు. అంతేకాక తొలగింపులను సవాలు చేస్తూ పిటిషన్ దాఖలు చేసిన రెండు కార్మిక సంఘాలకు చెందిన సభ్యులకు ఎలాంటి నోటీసులు జారీ చేయకూడదు. ప్రభుత్వం చేపట్టిన చర్యలు చట్టవిరుద్ధంగా ఉన్నాయని శాన్ ఫ్రాన్సిస్కో జిల్లా కోర్టు న్యాయమూర్తి సుసాన్ ఒన్నే ఇల్‌స్టన్ స్పష్టం చేశారు. చట్టాలు అమలవుతున్న దేశంలో ఇలాంటి పనులు చేయకూడదంటూ ప్రభుత్వంపై అక్షింతలు వేశారు. 'మనకు చట్టాలు ఉన్నాయి. ఇక్కడ జరిగిన పనులు చట్టానికి లోబడి లేవు' అని వ్యాఖ్యానించారు. షట్‌డౌన్ సమయంలో ఉద్యోగులను ఇంటికి పంపడం అసాధారణ చర్య అని అన్నారు. ప్రతిపక్ష పార్టీని అప్రదిష్టపాలు చేయడానికి ఉద్యోగుల తొలగింపును ఓ మార్గంగా ఎంచుకోవడం ప్రభుత్వం చేయాల్సిన పని కాదని చురక వేశారు. కాగా ఉద్యోగుల తొలగింపును వ్యతిరేకిస్తూ పిటిషన్ దాఖలు చేసిన రెండు కార్మిక సంఘాల్లో వేలాది మంది సభ్యులుగా కొనసాగుతున్నారు.



# సచివాలయంలో నీటి కొరత

హైదరాబాద్, : తెలంగాణ సచివాలయంలోనే మంచి నీటి కొరత ఏర్పడింది. తాగునీటి సరఫరా చేయాల్సిన కాంట్రాక్టర్లు చేతులెత్తేశారు. దీంతో ఎండాకాలం రాకముందే కొన్ని డిపార్ట్‌మెంట్స్ లో తాగునీటి సమస్య ఏర్పడింది. ఆయా విభాగాల్లో ఉద్యోగులు సొంతంగా వాటర్ బాటిల్స్ క్యారీ చేస్తున్నారు. భోజన సమయం, టీ టైమ్ లో కూడా మంచి నీళ్ల లేకపోవడంతో కొంతమంది ఉద్యోగులు క్యాంటీన్ లో వాటర్ బాటిల్స్ కొంటున్నారు. సచివాలయంలో వాటర్ సరఫరా చేసే కాంట్రాక్టర్లకు తాగునీటి బిల్లులను సైతం చెల్లించలేని స్థితికి ప్రభుత్వం దిగజారింది అనే విమర్శలు వస్తున్నాయి. నెల నెల బిల్లులు చెల్లించకపోవడంతో సదరు కాంట్రాక్టర్ మూడు రోజులుగా నీటి సరఫరాను నిలిపివేశారు. వివిధ శాఖలకు సంబంధించి దాదాపు 20 లక్షల వరకు బిల్లులు పెండింగ్ లో ఉన్నట్లు తెలుస్తోంది. బిల్లుల కోసం కాంట్రాక్టర్ ఎన్నిసార్లు సంబంధిత శాఖ అధికారులను సంప్రదించినా ప్రయోజనం లేకపోవడంతో చివరికి నీటి సరఫరా నిలిపివేశారు. తాగునీరు లేక ఇబ్బంది పడుతున్నస సిబ్బంది చివరకు ఇంటి నుంచి బాటిల్ తెచ్చుకుంటున్నారు. ఆయా శాఖల నుంచి డబ్బులు రావడం లేదని, వ్యక్తిగతంగా కొనుగోలు చేసుకోవాలని చెప్పినట్లు తెలుస్తోంది. ప్రతి నెల 300 ఇస్తే తాగునీరు సరఫరా చేస్తామని చెప్పడంతో ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సచివాలయంలో తాగునీటి కష్టాలు ఎండా కాలం కాకముందే ఇలా ఉండటంతో వేసవి కాలంలో ఎలాంటి పరిస్థితి ఉంటుందోనని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు.

# చైనాలో పెట్టుబడులు పెంచుతాం : ఆపిల్



బీజింగ్ : చైనాలో పెట్టుబడులు పెంచుతామని ఆపిల్ కంపెనీ తెలిపింది. అమెరికా, చైనా మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న సమయం లో ఆపిల్ కంపెనీ చేసిన ఈ ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఆపిల్ కంపెనీ సీఈఓ టిమ్ కుక్ బుధవారం చైనా పరిశ్రమల మంత్రి లీ లెచంగ్‌తో సమావేశమయ్యారు. ఆ వివరాలను చైనా ప్రభుత్వం విడుదల చేసింది. ఆపిల్ కంపెనీ చైనా మార్కెట్‌లో మరిన్ని ఉత్పత్తులు ప్రవేశపెడుతుందని, చైనా సరఫరాదారులతో కలిసి అభివృద్ధి చెందుతుందని సమావేశం సందర్భంగా లీ లెచంగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆపిల్ సహా విదేశీ కంపెనీలకు మంచి వ్యాపార వాతావరణం కల్పిస్తామని చెప్పారు. చైనా పర్యటన సందర్భంగా కుక్ షాంఘైలోని ఆపిల్ స్టోర్‌ను సందర్శించారు. చైనా గేమ్ డెవలపర్లతో సమావేశమయ్యారు. కాగా ఐఫోన్ల తయారీ సంస్థ ఆపిల్ చైనాలో ఏ మేరకు పెట్టుబడులు పెడుతుందన్న సమాచారం ప్రభుత్వ ప్రకటనలో ఇవ్వలేదు. అమెరికా, చైనా మధ్య నడుస్తున్న వాణిజ్య యుద్ధం ఇప్పటి వరకూ ఈ కంపెనీపై ఎలాంటి ప్రభావం చూపలేదు. ఇతర దేశాల్లో పెట్టుబడులు పెట్టవద్దంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దేశీయ దిగ్గజ కంపెనీలకు హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. హువావై వంటి చైనా కంపెనీలపై అమెరికా చాలా కాలం క్రితమే ఆంక్షలు విధించింది. ప్రపంచంలో అతి పెద్ద వినియోగదారుల మార్కెట్ అయిన చైనాకు అనుకూలంగా వ్యవహరిస్తే అధ్యక్ష భవనం ఆగ్రహించి తమ వ్యాపార ప్రయోజనాలను దెబ్బతీస్తుందేమోనని అనేక దేశీయ కంపెనీలు ఆందోళన చెందుతున్నాయి. అందుకే చైనాలో పెట్టుబడులపై అవి ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. దేశీయ తయారీ రంగంలో మరో వంద బిలియన్ డాలర్లు పెట్టుబడి పెడతామని ఆగస్టులో ట్రంప్‌కు కుక్ హామీ ఇచ్చారు. దీంతో ఉబ్బితబ్బిబయిన ట్రంప్ ఆయనకు 24 క్యారట్ల బంగారు స్టాండ్‌పై అమర్చిన ఫలకాన్ని బహుకరించారు. ఆపిల్ సంస్థ చైనాకు చెందిన సరఫరాదారులు, ఫ్యాక్టరీలపై ఆధారపడుతోంది. అది ఉత్పత్తి చేస్తున్న ఐఫోన్లలో చాలా వరకూ చైనాఫ్యాక్టరీలలోనే అసెంబుల్ అవుతున్నాయి. చైనా స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో డిమాండ్ అధికంగా ఉన్న నేపథ్యంలో అక్కడికి ఆపిల్ ఎగుమతులు పెరుగుతున్నాయి.

# వరుస సినిమాలతో అనుపమ దూకుడు





మలయాళ ముద్దుగుమ్మ అనుపమా పరమేశ్వర్ ఒక్కసారిగా తన జోరు పెంచింది. గత రెండు మూడేళ్ళుగా సెట్స్ మీద ఉన్న ఆమె సినిమాలన్నీ వరుస పెట్టి విడుదల కావడం మొదలైంది. దాంతో ఈ యేడాది అనుపమా పరమేశ్వరన్ నటించిన సినిమా మొత్తం ఆరు జనం ముందుకు వచ్చినట్టయ్యింది. విశేషం ఏమంటే ఈ ముద్దుగమ్మ నటించిన నాలుగు చిత్రాలు ఇప్పటికే ఈ యేడాది విడుదల కాగా, గురువారం ఓ మలయాళ చిత్రం, శుక్రవారం తమిళ చిత్రం జనం ముందుకు వస్తున్నాయి. ఈ యేడాది ప్రారంభంలోనే ప్రదీప్ రంగనాథన్ సరసన అనుపమా పరమేశ్వరన్ నటించిన 'డ్రాగన్' మూవీ విడుదలైంది. ఇది తెలుగులోనూ వచ్చింది. ఆ తర్వాత అనుపమా పరమేశ్వరన్ నటించిన మలయాళ చిత్రం 'జానకి వి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' సినిమా వచ్చింది.అనుపమా ఎంతో ఇష్టంగా చేసిన సినిమా 'పరదా'. తెలుగులో 'సినిమా బండి, శుభం' చిత్రాలను తెరకెక్కించిన ప్రవీణ్ కాండ్రేగుల ఈ సినిమాను రూపొందించాడు. విడుదలకు ముందు ఎంతో బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమా ఆ తర్వాత పెద్దంత ప్రభావాన్ని చూపించలేక పోయింది. ఈ సినిమా ప్రమోషన్స్ లో అనుపమా పరమేశ్వరన్ భావోద్వేగానికి గురి కావడంతో అప్పట్లో సోషల్ మీడియాలో ఆమె గురించి విశేష ప్రచారం జరిగింది. ఇక ఈ యేడాది వచ్చిన అనుపమా పరమేశ్వరన్ నాలుగో చిత్రం 'కిష్కింధపురి' . బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తో గతంలో 'రాక్షసుడు' మూవీలో నటించిన అనుపమా పరమేశ్వరన్. మరోసారి వీరిద్దరి కాంబోలో వచ్చిన 'కిష్కింధపురి' థియేట్రికల్ గా ఆశించిన స్థాయిలో కలెక్షన్స్ రాబట్టలేకపోయినా... ఓటీటీలో మంచి స్పందనే దీనికి లభించింది. తాజాగా దీపావళి కానుకగా అనుపమా పరమేశ్వరన్ నటించిన 'ది పెట్ డిటెక్టివ్' అనే మలయాళ చిత్రం గురువారం జనం ముందుకు వచ్చింది.నిజానికి ఇది గత యేడాది విడుదల కావాల్సిన సినిమా. రకరకాల కారణాలతో వాయిదా పడి ఎట్టకేలకు విడుదలైంది. ఇక శుక్రవారం ఆమె నటించిన తమిళ చిత్రం 'బైసన్' విడుదల కాబోతోంది.మారి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సీనియర్ హీరో విక్రమ్ తనయుడు ధృవ్ హీరోగా నటించాడు. కబడ్డీ నేపథ్యంలో ఈ సినిమా రూపుదిద్దుకుంది. 'బైసన్' తెలుగు వర్షన్ ఓ వారం తర్వాత 24న విడుదల కాబోతోంది. గతంలో మారి సెల్వరాజ్ తెరకెక్కించిన 'పరియేరుమ్ పెరుమాళ్'లో తనకు నటించే అవకాశం వచ్చిందని, కానీ అప్పుడు దాన్ని ఉపయోగించుకోలేక పోయానని, ఇప్పుడు మరోసారి ఆయన మూవీ 'బైసన్'లో ఛాన్స్ దక్కడం ఆనందాన్ని కలిగించిందని అనుపమా చెబుతోంది. మరి ఈ రెండు సినిమాల్లో ఏదైనా ఆమెకు మెమొరబుల్ హిట్ ను అందిస్తుందేమో చూడాలి.


# సినిమా..

# చీర కట్టులో మృణాల్

సీతారామం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ తెలుగులో తక్కువ సమయంలోనే టాప్ హీరోయిన్స్ జాబితాలో చేరి పోయింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి నటన ప్రతిభ ఉన్న కారణంగా మృణాల్ ఠాకూర్‌తో ఎక్కువ సినిమాలు చేసేందుకు తెలుగు ఫిల్మ్ మేకర్స్ ఆసక్తిగా ఉన్నారు. కానీ మృణాల్ మాత్రం ఎక్కువగా బాలీవుడ్ సినిమాల్లో నటించాలని అనుకుంటున్నట్లుగా ఉంది. అందుకే మృణాల్ ఠాకూర్ ఇప్పటి వరకు హిందీ సినిమాలతో బిగ్ బ్రేక్ దక్కకున్నా అక్కడే ఎక్కువ సినిమాలు చేస్తూ ఉంది. ఇటీవల కూడా మృణాల్ హిందీ సినిమాతో వచ్చింది,
రెండు మూడు హిందీ సినిమాలను ఆమె చేస్తూనే ఉంది. తెలుగులో చాలా అరుదుగా మాత్రమే ఈ సినిమాలు చేయడం ద్వారా విమర్శలు ఎదుర్కొంటున్న విషయం తెల్సిందే. ఇన్‌స్టాగ్రామ్‌లో మృణాల్ ఠాకూర్ అందాల షో మృణాల్ ఠాకూర్ ఈ మధ్య కాలంలో అందం గురించి చేసిన వ్యాఖ్యల కారణంగా వార్తల్లో నిలిచిన విషయం తెల్సిందే. సినిమాలతో కంటే ఎక్కువగా అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా మృణాల్ ఠాకూర్ వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు సైతం ఎప్పటిలాగే అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో మృణాల్ ఠాకూర్ ఏ ఫోటోలు షేర్ చేసినా తెగ వైరల్ కావడం మనం చూస్తూ ఉంటాం. 15 మిలియన్‌లకు పైగా ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న మృణాల్ ఠాకూర్ చీర కట్టు ఫోటోలను షేర్ చేసిన ప్రతి సారి లక్షల కొద్ది లైక్స్, అంతకు మించి కామెంట్స్, షేర్స్ దక్కుతూ ఉంటాయి. చీర కట్టులో మృణాల్ ఎప్పటికంటే దాదాపుగా డబుల్ అందంగా కనిపిస్తుంది అని చాలా మంది అంటూ ఉంటారు. చీర కట్టులో మృణాల్ ఠాకూర్ ఇన్‌స్టాగ్రామ్‌లో మృణాల్ ఈ ఫోటోలను షేర్ చేసి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఈ చీర కట్టు ఫోటోల్లో మృణాల్ చాలా అందంగా ఉంది. ఈ ఫోటోలతో పాటు ఇన్‌స్టాలో..
గణేష్ చతుర్థి ఎప్పుడూ నాకు ప్రత్యేకమైన పండుగ, ఇంట్లో ఎప్పుడూ సంతోషంను నింపే పండుగ. ఈ సంవత్సరం పార్వతి దేవికి, దైవిక స్త్రీత్వం, శక్తి గణేషుడి కృపతో మేము సంప్రదాయంగా మేము ఈ పండుగ జరుపుకుంటున్నాము. బంగారు రంగులతో కప్పబడిన గణేషుడి ఆశీర్వాదం దక్కడం చాలా సంతోషంగా ఉంది, అంతే కాకుండా ఆత్మ విశ్వాసం పెంచే విధంగా ఉందని మృణాల్ పోస్ట్ చేసింది. మృణాల్ ఠాకూర్ ఈ మధ్య కాలంలో బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బాగా వైరల్ అవుతోంది. నటిగానే కాకుండా సోషల్ మీడియాలో అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా రెగ్యులర్‌గా అందరి దృష్టిని ఆకర్షిస్తున్న విషయం తెల్సిందే...



# ఈ మరణాలను ఆపేదెలా..?



కళాశాలల్లో, కోచింగ్ సెంటర్లలో మార్కుల కోసం, ర్యాంకుల కోసంజరిగే తీవ్రమైన పోటీలో ఎంతో మంది యువత తమ చిరు నవ్వులు పోగొట్టుకుంటున్నారు. వారి మనసులలో పేరుకుపోయిన ఒత్తిడి, బయటకు చెప్పుకోలేని బాధ, చివరికి ప్రాణాలు తీసుకోవడానికి దారితీస్తోంది. ఈ భయంకరమైన పరిస్థితిని గుర్తించిన సుప్రీంకోర్టు కీలకమైన తీర్పు ఇచ్చింది. "నేర్చుకోవడంలో ఆనందం పోయి, ర్యాంకులు, ఫలితాలు, నిరంతర పోటీ ఆందోళనగా మారిపోయి ంది" అని న్యాయమూర్తులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై మద్దతు ఇవ్వడానికి, ఆత్మహత్యలను నివారించడానికి దేశంలో సమగ్రమైన, అమలు చేయదగిన చట్టపరమైన నియంత్రణలు లేవని కోర్టు లోతుగా విశ్లేషించింది. విద్యార్థుల ఆత్మహత్యలను ఆపడానికి 15 ముఖ్యమైన సూత్రాలతో కూడిన ఒక ప్రణాళికను ప్రకటించింది. విద్య అంటే కేవలం చదువు మాత్రమే కాదు, పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యమని ఈ తీర్పు తేటతెల్లం చేసింది. గణాంకాలు చెప్పే కఠిన వాస్తవం: జాతీయ నేర గణాంక సంస్థ 2022 నాటి "యాక్సిడెంటల్ డెత్స్ అండ్ సూసైడ్స్ ఇన్ ఇండియా" నివేదిక మన దేశంలో ఆత్మహత్య చేసుకున్న వారిలో 7.6 శాతం మంది విద్యార్థులే అని పేర్కొంది. 2022లో సుమారు 13,044 మంది విద్యార్థులు ప్రాణాలు తీసుకున్నారు. వీరిలో 2,248 మంది కేవలం పరీక్షలలో ఫెయిల్ అవడం వల్లే చనిపోయారని స్పష్టం చేసింది. 2001లో 5,425 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకోగా 2022 నాటికి ఈ సంఖ్య 13,044కి చేరింది. నియంత్రణ లేని కోచింగ్ పరిశ్రమ యువత జీవితాలను ఎలా ప్రమాదంలో పడేస్తుందో విశ్లేషిస్తుంది. సుప్రీంకోర్టు జోక్యం ఎందుకు?: ఈ తీర్పునకు తక్షణ కారణం, తన కుమార్తెకు జరిగిన అన్యాయంపై సుక్దేవ్ సాహా చేసిన పోరాటం. విశాఖపట్నంలోని ఒక కోచింగ్ సెంటర్‌లో నీట్ కోసం చదువుతున్న అతని పదిహేడేళ్ల కుమార్తె 2023 జులై 14న హాస్టల్ పైకప్పు నుండి పడిపోయి అనుమానాస్పదంగా మరణించింది. ఈ సంఘటనపై పోలీసులు సరిగా విచారించడం లేదని, కోచింగ్ సెంటర్ యాజమాన్యం నిజాలను దాచిపెడుతోందని ఆరోపిస్తూ సాహా హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ న్యాయం జరగకపోవడంతో చివరికి సుప్రీంకోర్టుకు వెళ్లారు. ఈ కేసును విచారించిన జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం%ô%ఆ ఒక్క సంఘటనను కేవలం వ్యక్తిగత విషాదంగా చూడకుండా అది దేశవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక సంక్షోభానికి, వ్యవస్థాగత లోపానికి నిదర్శనంగా విశ్లేషించింది. పోలీసు దర్యాప్తులో "లోతైన లోపాలు" ఉన్నాయని, "కీలక ఆధారాలను దాచిపెట్టే అవకాశం" ఉందని గమనించి సిబిఐ విచారణకు ఆదేశించడం ద్వారా వ్యవస్థల మధ్య జవాబుదారీతనం లేకపోవడంపైనా కోర్టు పరోక్షంగా దృష్టి సారించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, జీవించే హక్కు పరిధిలో మానసిక ఆరోగ్యం ఒక అంతర్భాగమని కోర్టు స్పష్టం చేసింది. ఈ హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, అందుకే ఈ ఆదేశాలను జారీ చేయాల్సి వచ్చిందని పేర్కొంది.

సంస్థలే జవాబుదారీ వహించాలి: విద్యార్థుల సమస్యలను విద్యాసంస్థలు పట్టించుకోకపోయినా, ఆ నిర్లక్ష్యం ఆత్మహత్యకు దారితీస్తే, ఆ సంస్థలే బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు గట్టిగా హెచ్చరించింది. ఈ తీర్పు విద్యార్థుల మానసిక ఆరోగ్యం, శ్రేయస్సును కాపాడటానికి ఒక బహుళ-రంగ విధాన ఆవశ్యకతను ప్రతిబింబిస్తుంది. అన్ని విద్యాసంస్థలు, కోచింగ్ సెంటర్లు ఒకే రకమైన మానసిక ఆరోగ్య విధానాన్ని పాటించాలి.

దేశవ్యాప్తంగా మానసిక ఆరోగ్యానికి ఒక ప్రామాణిక విధానాన్ని ఏర్పాటు చేయాలి. వంద మందికి పైగా విద్యార్థులున్న ప్రతి విద్యా సంస్థలో కనీసం ఒక అర్హత కలిగిన కౌన్సెలర్, సైకాలజిస్ట్‌ను తప్పనిసరిగా నియమించాలి. చిన్న సంస్థలు తగినంత మంది కౌన్సెలర్‌లు ఉండేలా చూసుకోవాలి. పరీక్షా సమయాల్లో విద్యార్థి బృందాలకు మెంటార్‌లను కేటాయించాలి. మానసిక ఆరోగ్య సేవలు, స్థానిక ఆసుపత్రులు, ఆత్మహత్య నివారణ హెల్ప్‌లైన్‌లకు తక్షణ రెఫరల్ కోసం అన్ని విద్యా సంస్థలు ప్రోటోకాల్‌లను ఏర్పాటు చేయాలి. ఇది అత్యవసర పరిస్థితుల్లో త్వరగా చర్యలు తీసుకోవడానికి సహాయపడుతుంది. టెలీ-మానస్, ఆత్మహత్యల నివారణ హెల్ప్‌లైన్ నంబర్‌లను హాస్టళ్లు, తరగతి గదులు, సాధారణ ప్రాంతాలు, వెబ్‌సైట్‌లలో పెద్ద అక్షరాలతో ప్రముఖంగా ప్రదర్శించాలి. బోధన, బోధనేతర సిబ్బంది అందరూ
కనీసం సంవత్సరానికి రెండుసార్లు ధృవీకరించబడిన మానసిక ఆరోగ్య నిపుణులచే శిక్షణ పొందాలి. ఈ శిక్షణలో మానసిక ప్రథమ చికిత్స, ఆత్మహత్య సంకేతాలను గుర్తించడం, స్వీయ-హానిని ఎదుర్కోవడం, రెఫరల్ విధానాలు ఉండాలి. ఉపాధ్యాయులు, వార్డెన్లు మొదలైనవారు విద్యార్థులలో మానసిక క్షోభను గుర్తించి, సరిగ్గా స్పందించడానికి ఇది కీలకం. తల్లిదండ్రులు, సంరక్షకులను నిరంతరం అవగాహనా కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహించాలి. విద్యార్థులపై అనవసరమైన విద్యా ఒత్తిడిని తగ్గించి ఇంట్లో సహాయకవాతావరణాన్ని ప్రోత్సహించడం ఈ సెషన్ల లక్ష్యం. లైంగిక వేధింపులు, ర్యాగింగ్, కులం, వర్గం, లింగం, లైంగిక ధోరణి, వైకల్యం, మతం లేదా జాతి ఆధారిత బెదిరింపులకు సంబంధించిన సంఘటనలను నివేదించడానికి, పరిష్కరించడానికి, నివారించడానికి పటిష్టమైన, గోప్యమైన అందుబాటులో ఉండే సమగ్ర ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాలను ఏర్పాటు చేయాలి. ఫిర్యాదుదారులు లేదా విజిల్ బ్లోయర్‌లపై ప్రతీకార చర్యలకు "జీరో-టాలరెన్స్ విధానం" ఉండాలి. ఇటువంటి కేసులలో మానసిక ఆరోగ్య నిపుణులకు తక్షణ రెఫరల్ తప్పనిసరి. ఫిర్యాదులపై సకాలంలో లేదా తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమైతే ప్రత్యేకించి అటువంటి నిర్లక్ష్యం విద్యార్థి ఆత్మహత్యకు లేదా స్వీయ-హానికీ దారితీస్తే, అది "సంస్థాగత దోషం'గా పరిగణించబడుతుంది. ఇది నిర్వాహకులను నియంత్రణ మ చట్టపరమైన పరిణామాలకు బాధ్యులను చేస్తుంది. అన్ని హాస్టళ్లు ట్యాంపర్-ప్రూఫ్ సీలింగ్ ఫ్యాన్‌లు, భద్రతా పరికరాలను అమర్చాలి. అలాగే ఆత్మహత్యా యత్నాలను నిరోధించడానికి పైకప్పులు, బాల్కనీలు ఇతర ప్రమాదకర ప్రాంతాలకు ప్రవేశాన్ని నియంత్రించాలి. అకడమిక్ పని తీరు ఆధారంగా విద్యార్థుల బ్యాచ్‌లను వేరుచేయడం, బహిరంగంగా అవమానించడం, విద్యార్థి సామర్థ్యానికి అనుగుణంగా లేని విద్యా లక్ష్యాలను విధించడం వంటివి కోచింగ్ సెంటర్లు, విద్యా సంస్థలు చేయకూడదు. ఇది ఒత్తిడిని తగ్గించి, విద్యార్థులపై అనవసరమైన భారాన్ని తొలగించడానికి సహాయ పడుతుంది. విద్యా సంస్థలలో మానసిక ఆరోగ్యం శ్రేయస్సు పద్ధతులపై వార్షిక బాహ్య నిపుణులతో నిర్వహించాలి. ఆత్మహత్యా యత్నాన్ని జిల్లా అధికారులకు అధికారికంగా నివేదించాలి. సంస్థలు అంతర్గత విచారణలు నిర్వహించి, నివారణ చర్యలను నమోదు చేయాలి, ఇది పారదర్శక తను పెంచుతుంది. బాధ్యతను నిర్ధారిస్తుంది. విద్యార్థుల ఆత్మహత్య లు, మానసిక ఆరోగ్యానికి సంబంధించిన డేటాను సేకరించడానికి, విశ్లేషించడానికి ఒక జాతీయ డేటా బేస్‌ను ఏర్పాటు చేయాలని పరోక్షంగా ఈ తీర్పు సూచిస్తుంది. చివరగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు రెండు నెలల్లోగా ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల నమోదు, నియంత్రణ, పర్యవేక్షణకు నిబంధనలను నోటిఫై చేయాలి, ఈ నిబంధనలు విద్యార్థుల భద్రత, మానసిక ఆరోగ్య రక్షణలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ఇది కోచింగ్ సెంటర్ల అదుపులేని వృద్ధిని, వాటిలో నెలకొన్న ఒత్తిడిని పరిష్కరించడానికి వాటిని ఎంత పకడ్బందీగా అమలు చేస్తారనే దానిపై ఆధారపడి ఉంటుంది. వార్షిక తనిఖీలు జవాబుదారీతనాన్ని పెంచుతాయి. కేవలం మార్కుల వెనుక పరిగెత్తే ధోరణిని వదిలిపెట్టి, పిల్లల సమగ్ర అభివృద్ధికి, మానసిక స్థితిస్థాపకతను ప్రోత్సహించే విద్య వైపు మన సమాజం మళ్లినప్పుడే సాధ్యమవుతుంది.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215